Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4

సంచిక : 71

బుధవారం, ఆగస్టు,23,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


## మర్రి రవీందర్ రెడ్డికి సతీ వియోగం - పలువురి సంతాపం



సనత్‌నగర్, ఆగస్ట్ 22 ( ప్రజా మంటలు ): దివంగత మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ మర్రి చెన్నారెడ్డి ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. మాజీ మంత్రి, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి సోదరుడు మర్రి రవీందర్ రెడ్డి సతీమణి సరళా దేవి (70) మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. ఆమె మృతి పట్ల పలువురు నాయకులు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తూ, మర్రి రవీందర్ రెడ్డికి తమ సానుభూతి తెలిపారు. సరళాదేవి అంత్యక్రియలు బుధవారం మద్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ లోని వైకుంఠ మహాప్రస్థానంలో జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.




### అధికారంలోకి రాగానే

# కుల గణన

**రాష్ట్రంలో రైతు రుణాలను మాఫీ చేస్తాం**
**మహిళలకు నెలకు 1500 ఇస్తాం**
**500కే సిలిండర్ అందచేస్తాం**
**మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ఖర్గే వాగ్దానాలు**

భోపాల్, : మధ్యప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత కుల జనగణనను కాంగ్రెస్ నిర్వహిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. మంగళవారం బుందేల్‌ఖండ్ ప్రాంతంలోని సాగర్‌లో ఒక బహిరంగ సభనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిఫార్సు మేరకు మంజూరైన బుందేల్‌ఖండ్ ప్యాకేజ్‌ని రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం అమలుచేయలేదని ఆరోపించారు. హింసాకాండతో తల్లడిల్లిన మణిపూర్ కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఖర్గే ఆరోపించారు. ఈ నెల మొదట్లో రూ. 100 కోట్ల వ్యయంతో షెడ్యూల్డు కులాల ఆరాధనీయుడు సంత్ రవిదాస్ స్మారకం, ఆలయానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసిన విషయాన్ని ఖర్గే ప్రస్తావిస్తూ సాగర్‌లో సంత్ రవిదాస్ ఆలయానికి శంకుస్థాపన చేసిన మోడీ ఢిల్లీలో సంత్ రవిదాస్ ఆలయాన్ని కూల్చివేశారని ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలోనే సంత్ రవిదాస్ పేరును ప్రధాని మోడీ గుర్తు చేసుకుంటారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మధ్య ప్రదేశ్ లో అధికారంలోకి రాగానే కుల గణన చేపడతామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వాగ్దానం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రం లోని రైతుల రుణాలను మాఫీ చేస్తాం. రూ.500కే ఎల్‌పీజీ సిలెండర్ ఇస్తాం. మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం అందిస్తాం. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకం అమలు చేస్తాం. 100 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇస్తాం. ముఖ్యంగా రాష్ట్రంలో కులగణన చేపడతాం. ప్రస్తుతం మా వర్కింగ్ కమిటీలో 6 మంది బీసీలు ఉన్నారని ఖర్గే తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ప్రస్తుత ప్రభుత్వం అక్రమంగా అధికారంలోకి వచ్చిందని ఖర్గే విమర్శించారు. బీజేపీ మా ఎమ్మెల్యేలను దొంగిలించారు.

### సీఎం కేసీఆర్ వ్యూహాలకు ప్రతిపక్షాలు

# బేజారు

**కేసీఆర్ వ్యూహానికి కకావికలం.. మంత్రి హరీశ్ రావు**
**బీఆర్ఎస్‌కు బీజేపీకి ఉన్న తేడా అదే..**
**సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన..**



మెదక్ : సీఎం కేసీఆర్ వ్యూహాలకు ప్రతిపక్షాలు బేజారవుతున్నాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేపు మెదక్‌లో సీఎం కేసీఆర్ పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంత్రి మీడియాతో మాట్లాడారు. మెదక్ వేదికగా రేపు సీఎం కేసీఆర్ ప్రగతి శంఖారావం పూరిస్తారు. బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన తర్వాత మొదటి సభ నూతన ఉత్సాహంతో సభ జరుగనుందని పేర్కొన్నారు.

### పేదల ఆత్మగౌరవమే

# ప్రతీకలు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



నాగర్ కర్నూల్ : పేదల ఆత్మగౌరవమే ప్రతీకలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లని మంగళవారం వనపర్తి జిల్లా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ఖిల్లాగణపురం మండలంలో పలు గ్రామ పంచాయతీలలో పర్యటించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేశారు. సోలిపూర్. రుక్కన పల్లి. డిటి తాండా. ఆముదం బండ తండా. కర్నే తండా. గట్టుకడిపల్లి. ఆ గారం. ఖానాపూర్. కామాలుద్దీన్ పూర్. గ్రామ పంచాయతీలలో పర్యటించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రారంభోత్సవం. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టా సర్టిఫికెట్ ల ప్రధానం. కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం.
ఆరోగ్య ఉపకేంద్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రసంగిస్తూ దేశంలో ఎక్కడ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం నేటికి కూడా లేదు అని పేద ప్రజల కలలు నెరవేర్చాలని సొంత ఇం టి కల సహకారం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమం త్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. ఇలాంటి సంక్షేమ పథకం ప్రవేశపెట్టాలని డబల్ బెడ్ రూమ్ఇండ్ల నిర్మించి ఇవ్వడం జరిగిందని అన్నారు. వనపర్తి అసెంబ్లీ నియోజ కవర్గం లో3225 ఇండ్లు మంజూరు చేసి ఇప్పటివరకు 3 వేల ఇండ్లు పూర్తి అయ్యాయని అన్నారు. ఘనపురం మండలంలో ఒకేరోజు 539 ఇండ్లను లబ్ధిదా రులకు అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు అందరూ గృహప్రవేశాలు చేస్తున్నారని మిగిలిన వారికి మరో నాలుగు నెలల లో మిగిలిన గృహాలను పూర్తి చేస్తామనిహామీ ఇచ్చారు.దీనికి తోడు ప్రజల డిమాండ్ మేరకు రూ.3లక్షల సహాయం అందించే గృహలక్ష్మి పథకం ప్రారంభించడం జరిగిందని అన్నారు.

# వెంకట రామారెడ్డి గొప్ప పరిపాలనాదక్షుడు

**మంత్రి శ్రీనివాస్ గౌడ్**



మహబూబ్‌నగర్ : కొత్వాల్ రాజ బహదూర్ వెంకట రామారెడ్డి గొప్ప పరిపాలనాదక్షుడు. నిజాం కాలంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పని చేసి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వెంకట రామారెడ్డి 154వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ వద్ద వెంకట రామారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.రెడ్డి హాస్టల్ ద్వారా అనేక మందిని ప్రయోజకులను చేసిన ఘనత ఆయనది. ఎంతో మంది పేదలకు హాస్టల్స్‌లో ఆశ్రయం కల్పించి ప్రయోజకులను చేశారన్నారు. అతడిని ఆదర్శంగా తీసుకొని అనేక సామాజిక వర్గాలకు చెందినవారు హాస్టళ్లు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.




### రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది

# బీఆర్ఎస్ ప్రభుత్వమే

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

యాదగిరిగుట్ట: ఎవరెన్ని చేసినా, ప్రతిపక్షాలు తలకిందులుగా పొర్లు దండాలు పెట్టినా, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరేనని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజలు సుఖ శాంతులతో ప్రశాంతంగా జీవించాలంటే, కేసీఆర్ మరోసారి సీఎం కావాల్సిందేనని స్పష్టం చేశారు.



### లూనా-25 ఎందుకు కూలిందో చెప్పిన


# రష్యా

మాస్కో: రష్యా స్పేస్ మాడ్యూల్ లూనా-25 చంద్రుడిపై కూలిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రయోగం విఫలం కావడానికి గత కారణాలను రష్యా అంతరిక్ష సంస్థ రాస్‌కాస్మోస్ వెల్లడించింది. ఆ ఏజెన్సీ అధిపతి యూరి బోరిసోవ్ కొన్ని విషయాలను తెలిపారు. నిర్దేశిత సమయంలో ఆ మాడ్యూల్‌లోని ఇంజిన్లు ఆఫ్ కాలేదని అన్నారు. దాంతో ఆ లూనా-25 అనుకున్న కక్ష్యను దాటి మరో కక్ష్యలోకి వెళ్లినట్లు చెప్పారు. దురదృష్టవశాత్తు తాము అనుకున్నట్లు ఇంజిన్ షట్‌డౌన్ కాలేదని, ముందుగా అనుకున్నట్లు 84 సెక్లనలో ఇంజిన్ ఆఫ్ కావాలని, కానీ ఆ ప్రక్రియ జరిగేందుకు 127 సెకన్లు పట్టిందని, దాంతో లూనా-25 కూలి పోవాల్సి వచ్చిందని బోరిసోవ్ తెలిపారు.

### 60 ఏండ్లు అధికారంలో ఉండి కాంగ్రెస్ మహిళలకు


# చేసిందేమిటి?

**ఎమ్మెల్సీ కవిత ఫైర్**



హైదరాబాద్ : 60 ఏండ్ల తమ పాలనలో అసెంబ్లీ, పార్లమెంట్‌లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించలేని చేతకాని కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకాంగ్రెస్ నేతలపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు మహిళా బిల్లుపై వారి అధిష్టానాన్ని ఏ ఒక్క రోజైనా నిలదీశారా? మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని గత పదేండ్లలో సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, గాంధీ భవన్ గాడ్సే అయిన రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీని ఎందుకు ప్రశ్నించలేదన్నారు.

## ప్రజానాడి




# హరీష్ రావు పై మైనంపల్లి వ్యాఖ్యలను గర్హనీయం

**- ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు**



కరీంనగర్ ఆగస్ట్ 22 (ప్రజా మంటలు) : తెలంగాణ పోరాటం మొదటి రోజు నుండి నేటి వరకు ఇటు తెలంగాణ అభివృద్ధికి అటు బీఆర్ఎస్ పార్టీ కొరకు అహర్నిశలు శ్రమిస్తూ, బంగారు తెలంగాణ దిశగా ముందుకు సాగుతున్న తెలంగాణ రథసారథి ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ, రాష్ట్రాన్ని అన్నీ రంగాలలో అత్యున్నత శిఖరాన నిలబెట్టిన తన్నీరు హరీష్ రావుపై మైనంపల్లి హనుమంతరావు అర్థరహిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ఒక ప్రకటనలో ఖండించారు. శాసన సభ్యునిగా ఎంతో అనుభవం ఉండి, ఎన్నవయేళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న హన్మంత రావు, మరో నాయకుని విచాక్షణారహితంగా విమర్శించడం, వ్యక్తిగత ఆరోపణలు చేయడం ఆయన స్థాయికి తగదని, వెంటనే హరీష్ రావుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని యాదగిరి శేఖర్ రావు డిమాండ్ చేశారు.
పవిత్ర తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఇటువంటి వ్యాఖ్యలు ఎంత మాత్రం సరికావని, తప్పులు అందరూ చేస్తారని, కానీ తప్పు తెలుసుకున్న వారు మాత్రమే ప్రజా జీవితంలో సఫలం అవుతారని, మైనంపల్లి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని పక్షంలో ఆయన సొంత నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు , ప్రజలు , రాబోయే ఎలక్షన్లలో ఆయనకు వ్యతిరేకంగా పనిచేసి, వారిని ఓడించే దిశగా అడుగుల వేస్తారని శేఖర్ రావు డిమాండ్ చేశారు. ఇంకా, ప్రజా జీవితంలో ఉన్న తోటి నాయకుల పట్ల ఇలా చులకనగా మాట్లాడటం సరికాదని, ఇప్పుడు హన్మంతరావు మాటలను వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నామని, వెంటనే వారు తమ తప్పు సరిదిద్దుకోవాలని హితవు పలికారు. సిద్దిపేటలోనే కాదు హరీష్ రావుకు ఉన్న ప్రజాబలంతో ఏ నియోజకవర్గ నుంచి అయినా పోటీ చేసి గెలిచే సత్తా ఉన్నాయని, ఆ విశ్వాసం తమకి ఉన్నదని గుర్తు చేస్తూ, ఈ సమయంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు, అందరూ హరీష్ రావుకు అండగా ఉన్నారని, తెలంగాణ అభివృద్ధి కోరుకొనేవారందరు హరీష్ రావుకు, కెసిఆర్ కు అండగా నిలవాలని యాదగిరి శేఖర్ రావు పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, పలకలు పంపిణీ



మెట్ పల్లి ఆగస్ట్ 22 (ప్రజామంటలు)

మెట్ పల్లి ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ వెల్పర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఎంపీపీ ఎస్ ఇంద్రానగర్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు చాక్ పీస్ పలకలు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షులు మంత్రి అంజయ్య, మాజీ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మహాజన నరసింహులు సొసైటీ కమిటీ సభ్యుల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు. విద్యార్థిని విద్యార్థులకు దొంతుల చంద్రశేఖర్ సహకారంతో జరిగిందని అన్నారు. కార్యక్రమాల్లో అధ్యక్షులు మంత్రి అంజయ్య, ఆర్యవైశ్య సంఘ నాయకులు మహాజన్ నర్సింహులు, ఉపాధ్యక్షులు ఎల్ఐసి ముక్క శ్రీనివాస్, దొంతుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లో ఘనంగా లలిత దేవి, మణిద్వీప వర్ణన పారాయణం



మెట్ పల్లి ఆగస్ట్22 (ప్రజామంటలు)

మన సారే మనసారా కార్యక్రమాన్ని హిమజ మెట్ పల్లి పట్టణంలో నిర్వహించారు. ప్రతి నెల అమ్మవారి దేవాలయలలో లలిత దేవి, మణిద్వీప వర్ణన పారాయణం ఘనంగా నిర్వహిస్తున్నారు. అక్కడ ఉన్న దేవాలయాలలో వున్న దేవుళ్ళ స్తోత్రాలు పఠిస్తూ పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని ఓంకారేశ్వర దేవాలయంలో అన్నపూర్ణ దేవి దగ్గర అమ్మవారి పారాయణం నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి చీర, సారే ఓడిబియ్యం పూలు పండ్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళలు, ఆలయ పురోహితులు, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

## పుట్టినరోజు సందర్భంగా హనుమాన్ మందిరంలో



మెట్ పల్లి ఆగస్ట్ 22 (ప్రజామంటలు)

మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో కాశీ బాగ్ హనుమాన్ మందిరంలో లయన్స్ క్లబ్ సభ్యులు దొంతుల పవన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా దాదాపు 200 మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు కార్యదర్శ ముత్యాల ఆనంద్ రెడ్డి, బివి నరసింహారావు, జాప నారాయణ శంకర్, ఆలయ నిర్వహకులు, కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మ దగ్ధం



తరిగొప్పుల ఆగస్ట్ 22 (ప్రజామంటలు)

ఆర్థిక శాఖ మంత్రి తెలంగాణ మూల స్తంభం అయినా తన్నీరు హరీష్ రావు పై వ్యక్తిగత విమర్శలు చేసిన మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను మండల కేంద్రంలో దగ్ధం చేశారు ఈ సందర్భంగా బారాస మండల అధ్యక్షుడు పింగిలిజగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలో మైనంపల్లి దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగిందని. మైనంపెల్లి నీ చరిత్ర ఏంటో నీ బ్రతుకు ఏమిటో రాష్ట్ర ప్రజలకు తెలుసునని నీ స్థాయి ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని మంత్రి హరీష్ రావు ని విమర్శించెంత అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, జొన్న గొని సుదర్శన్ గౌడ్, ముద్దసాని వెంకట్ రెడ్డి, మండల కోఆర్డినేటర్ జొన్నగొని కిష్టయ్య, వంగ రామరాజు, అర్జుల సుధాకర్ రెడ్డి, చెన్నూరి సంజీవులు, అంకం రాజారాం, మాజీవైస్ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ సిద్ధిని మైపాల్, తాళ్ల పెల్లి పోచయ్య, తుపాకుల సత్తయ్య, సాయిల్ల రాజు, సుంకరి రవి, యూత్ అధ్యక్షుడు మల్యాల సుదీర్, ఖాతా విజయ్, సుంకరి సారయ్య, ఎడ్ల బాబు, దయాకర్, యాటెల్లి ఉప్పలయ్య, జైపాల్ రెడ్డి, రమేష్, గౌస్, వంగ భీమయ్య, కలకుంట్ల వెంకటయ్య, మాటూరి రమేష్, పుప్పాల వెంకటేశ్వర్లు, రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఓటరు అవగాహనకు వృద్ధులే ఆదర్శం కావాలి

### - జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష




జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు)

రానున్న ఎన్నికల్లో మీ ఇంట్లో, మీ మీ పరిసర ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఉన్నట్లు అయితే వారితో ఓటు నమోదు చేయించి ఓటరు అవేర్నెస్ కలిగించడానికి నేటి వృద్ధులే ఆదర్శం కావాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వీప్ కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ సమావేశ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ముందుగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ కాలంలో మీరు తీసుకున్న ఆహారం శారీరక శ్రమ ఇంత చక్కటి ఆరోగ్యానికి మూల కారణాలని అన్నారు. ఉమ్మడి కుటుంబంలో నివసించేటప్పుడు మన అమ్మమ్మలు, తాతయ్యలు పెద్దవారు మన ప్రవర్తన శైలిపై వారు చెప్పే మాటలు మన జీవితానికి బాటలు వేసేలా ఉండేవని చెప్పారు. ఈరోజు తాను జిల్లా కలెక్టర్ గా ప్రజలకు సేవ చేయడానికి మీ ముందు ఉన్నానంటే అమ్మానాన్న ప్రోత్సాహం వారు చెప్పిన నడవడిక నన్ను ముందు వరుసలో ఉంచాయని చెప్పారు. ఇప్పుడున్న జనరేషన్లో పెద్దవాళ్లతో మనం లేకపోవడం నైతిక విలువలు ఎక్కడో మిస్ అవుతున్నామని గమనించదగ్గ విషయం అని అన్నారు. చిన్న చిన్న కారణాలతో పిల్లలు యువత సున్నిత మనస్తత్వంతో తల్లిదండ్రులతో గొడవపడి చనిపోతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు మీరు ఇచ్చిన అనుభవాలు మాకు గుణపాటాలుగా మారాలని నేటి యువతకు మార్గదర్శం మీరేనని చెప్పారు. వయసు రీత్యా వృద్ధాప్యం అనేది ప్రతి మనిషికి వచ్చేదేనని ఆరోగ్య సమస్యలు సహజమని ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యం కాపాడుకుంటూ మంచి ఆహారం తీసుకోవాలన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను రక్షణ పోషణ విషయంలో పిల్లలదే బాధ్యత అని బాధ్యతను విస్మరించి ప్రదర్శిస్తే సీనియర్ సిటిజన్స్ యాక్ట్ ప్రకారం ఫిర్యాదులు అందినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. గత ఎన్నికల ఓటింగ్ ను పరిశీలించినట్లయితే ఏ నియోజకవర్గంలో తక్కువ ఓటింగ్ పెర్సెంటేజ్ నమోదు అయిందో దాన్ని పరిగణలోకి తీసుకోవాలని అర్బన్ ఏరియాలలో ఓటింగ్ పర్సంటేజ్ తక్కువ నమోదు అయిందని దాని దృష్టిలో పెట్టుకుని పెట్టుకుని ప్రజలు పూర్తి స్థాయి ఓటింగ్ లో పాల్గొనుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎన్నికల నిర్వహణ లో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఎన్ఎస్ఎస్,ఎన్సిసి వాలంటరీలను ఏర్పాటు చేసి వృద్ధులు, పి డబ్ల్యూ డి ఓటర్ల కు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాల లో వృద్ధులకు వీల్ చైర్ మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం, ర్యాంపు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో హెూం ఓటింగ్ ను ఎన్నికల నియమ నిబంధనలలో పొందు పరచడం జరిగిందని, ఇందుకోసం పి డబ్ల్యూడి లు 40% కంటే ఎక్కువగా ఉన్న వాళ్లు, అలాగే వృద్ధులకు 80 సంవత్సరాలు పై బడిన వారి కోసం హెూం ఓటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. సాధ్యమైనంత వరకు పోలింగ్ స్టేషన్ కే వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూసుకోవాలన్నారు. ఈ హెూం ఓటింగ్ కి ఎలక్షన్ ఓటింగ్ రోజుకు 5 రోజుల ముందుగానే 12 డి ఫాం ద్వారా అప్లై చేసినట్లయితే వారు ఇంటి నుండి ఓటింగ్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ గత ఓటింగ్ లో వారి వారి అనుభవాలను, వారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఎలక్ట్రాన్ ఓటింగ్ యంత్రం ద్వారా సీనియర్ సిటిజన్స్ కి ఓటింగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఈవిఎం , వివి ప్యాడ్ ద్వారా ఓటింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీనియర్ సిటిజన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ కి పూలమాలలతో, శాలువాలతో గౌరవంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బి ఎస్ లత, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ బి నరేష్, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్, రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అధ్యక్షులు గంగ రాజన్, సంబంధిత సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి కొండల్ రెడ్డి

హుజురాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు)

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు తన్నీరు హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును తక్షణమే బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని హుజురాబాద్ పాక్స్ చైర్మన్, పాక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడవెల్లి కొండాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... స్వార్థం కోసం మైనంపల్లి మెదక్ జిల్లా స్థానాన్ని తన కుటుంబ సభ్యులకు కావాలని అడగగా సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం పాత వారికే కేటాయించడం జరిగిందని కానీ మైనంపల్లి హనుమంతరావు కుట్రబుద్ధితో హరీష్ రావు పై అనవసర ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి హరీష్ రావుపై నోరు పారేసుకొని మైనంపల్లి క్షమించరాని నేరం చేశారని ఆయన అన్నారు. మైనంపల్లికి కేటాయించిన పార్టీ టికెట్ ను రద్దుచేసి ఆయనను బిఆర్ఎస్ పార్టీ నుండి శాశ్వతంగా తొలగించాలని కొండాల్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్న



సీఎం కేసీఆర్ కు అండదండగా ఉండి, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న హరీష్ రావు పై హనుమంతరావు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో మైనంపల్లి హనుమంతరావును గ్రామాల్లో తిరగకుండా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు అడ్డుకోవడం జరుగుతుందని కొండాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు డాక్టర్ సంగెం ఐలయ్య, సీనియర్ నాయకుడు పోరెడ్డి దయాకర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ తులసి లక్ష్మణమూర్తి, కెసిఆర్ సేవాదళం పట్టణ అధ్యక్షుడు ఇప్పలపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు పట్టం కడితేనే పేదలకు మేలుడీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్



ధర్మపురి ఆగస్ట్ 22 (ప్రజామంటలు)

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితేనే నిరుపేదలకు మేలు ఒనగూరు తుందని కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్మన్, ప్రస్తుత జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామానికి చెందిన నేతకాని కాలనీ చెందిన సుమారు 100 మంది కాలనీ వాసులు డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మణ్ కుమార్ వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ....రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద దళిత వర్గానికి చెందిన ప్రజలకు మేలు జరుగుతుందని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ స్వాగతం పలుకుతున్నామని, ఇటీవలే నేతకాని సామాజిక వర్గాల వారికి చెందిన భూమిని, కొందరు భూస్వాములు ధరణీని అడ్డుపెట్టుకొని ఆక్రమించాలని చూస్తున్నట్టు కాలనీ వాసులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, అట్టి భూమిని కాపాడుకునే విషయంలో జీవన్ రెడ్డి నాయత్వములో వారికి అన్నీ విధాల అండగా ఉంటామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని, గెలిచిన వెంటనే ఇక్కడి సమస్యలన్నింటిని పరిష్కరించే బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానన్నారు. ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ 1 అధ్యక్షులు కుంట సుధాకర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, ధర్మపురి టౌన్ యూత్ అధ్యక్షులు అప్పం తిరుపతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భుమేష్, జైన ఉప సర్పంచ్ శ్రీనివాస్ ,లక్ష్మణ్, దొంతపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, రాజశేఖర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగాడాక్టర్ రాచకొండ యాదగిరి బాబు

మెట్ పల్లి ఆగస్ట్ 22 (ప్రజామంటలు)



భాజపా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెట్ పల్లి కి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు ని బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు బిజెపి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... కోరుట్ల నియోజకవర్గం లో బిజెపి పార్టీ బలోపేతానికి నియమించినట్టు తెలిపారు. అనంతరం యాదగిరి బాబు మాట్లాడుతూ.... తనకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తా చేస్తానని అలాగే రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి ఎంపీ ధర్మపురి అరవింద్ కి నియామకం జరిపిన జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు కి నా యొక్క కృతజ్ఞతలు తెలిపారు

## ఎన్ఎస్వి జూనియర్ కళశాలలో షీ టీం, ఏహెచ్ టియు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం



జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు)

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం ఎన్ఎస్వి జూనియర్ కళాశాలలో షీ టీం, ఏహెచ్టి యు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా... జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం పై అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు, విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్.ఐ వెంకటేశ్వర్లు, ఏ ఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కళాశ్రీ గుండెటి రాజుకు కళా సేవా పురస్కారం ప్రధానం



జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు)

జగిత్యాలకు చెందిన ప్రముఖ కళాకారుడు, కళాశ్రీ అధినేత గుండేటి రాజుకు కళా సేవా పురస్కారం ప్రదానం చేశారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త నిర్వహణలో మంగళవారం కరీంనగర్ ఫిలిం భవన్ లో ప్రపంచ జానపద కళోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగర్ మేయర్ సునీల్ రావు చేతుల మీదుగా గుండేటి రాజు చేస్తున్న కళా, సాహితీసేవాకు గాను శాలువాతో సన్మానించి ,కళా సేవా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేటర్ ఎడ్ల అశోక్, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు జి. కృపాదానం తో కళాశాల ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.

## కలశ ఉద్వాసన కార్యక్రమంలో పాల్గొన్న కర్ణాటక ఎమ్మెల్సీ పాటిల్



జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు)

శ్రీ నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ లలితా సహస్రనామ పారాయణ 5వ రోజు కలశ ఉద్వాసన సందర్భంగా కర్ణాటక ఎమ్మెల్సీ బి.జి. పాటిల్, బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, బీర్పూర్ మండల ఇన్చార్జ్ పడాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మ దహనం చేసిన హుస్నాబాద్ బీఆర్ఎస్ నాయకులు



**హుస్నాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మ దహనం చేసిన హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు ఖబర్దార్ మైనంపల్లి చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రజిత వెంకన్న, లకావత్ మానస, కాసర్ల అశోక్ బాబు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేసి, సమ్మె విరమింప చేయ్యాలి

### - మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి వినతి




**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

రాష్ట్ర వ్యాప్తంగా గత 17 రోజులుగా రెండవ ఏఎన్ఎంలు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిలబడికి నిరాహార దీక్షలు, ధర్నాలు చేస్తున్నారు. మంగళవారం జనగామలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు సిహెచ్ రాజారెడ్డి సమ్మెకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి రెండవ ఎఎన్ఎం లను ప్రభుత్వం పట్టించుకోక పోవడం చాలా బాధాకరమన్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలను కాపాడిన, ఘన చరిత్ర రెండవ ఏఎన్ఎం లకు ఉందని, కోరుతున్న కోరికలు పూర్తిగా న్యాయ సమ్మతమైనవని, సుప్రీంకోర్టు సైతం నిబంధనలు పాటించి ఉద్యోగాలు పొందిన, చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరిని క్రమబద్ధీకరణకు అర్హులే అని స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎఎన్ఎంలను ఇబ్బందులు గురి చేయకుండా తక్షణమే రెగ్యులరై చేసి సమ్మె విరమింప చేసి వారిని వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే ఒక సమస్య పరిష్కారం అయ్యేంతవరకు జరిగే పోరాటంలో కార్మికులను సమైక్యపరిచి సమ్మె పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు ఎల్. వనజ, కవిత, డి. సునీత, జి. రేఖ, బి. వనజ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జక్కుల జగదీశ్వర్



**కోరుట్ల ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

అఖిల భారత పద్మశాలీ సంఘం అనుబంధ సంఘం అయిన తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన జక్కుల జగదీశ్వర్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ నియమాక ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని పద్మశాలీ సంఘం లో జిల్లా అధ్యక్షుడు చిలువేరి రామకృష్ణ నియమాకపత్రాన్ని జక్కుల జగదీశ్వర్కు అందజేశారు. ఈ సందర్భంగా జక్కుల జగదీశ్వర్ మాట్లాడుతూ... పద్మశాలీల సంక్షేమానికి, ఐక్యతకు వంతు కృషి చేస్తానని, తన నియమాకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ ప్రభాకర్, మురళి, జిల్లా, పట్టణ అధ్యక్షులు చిలువేరి రామకృష్ణ, జక్కుల ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు జక్కుల ప్రసాద్,నాయకులు వాసం భూమానందం, రుద్ర సుధాకర్, పెంట కిషోర్, సిరిపురం గంగాధర్, గొనె శంకర్, వంగరి గణేష్, గాజెంగి లక్ష్మిపతి, రుద్ర ప్రకాష్, జక్కుల రామకృష్ణ, మచ్చ శ్రీధర్ పాల్గొన్నారు.



హైదరాబాద్ లో తెలంగాణ హెూం మంత్రి మహమూద్ అలీ ని వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఆయన వెంట జగిత్యాల బిఆర్ఎస్ నాయకులు ఆమీన్ భాయ్, మజ్లిస్ నాయకులు, ఎంఐఎం అధ్యక్షులు యూనుస్ నదిమ్ ఉన్నారు.

# కురుమల ద్రోహి ముఖ్యమంత్రి కేసీఆర్

### - రాష్ట్రంలో ఏ ఒక్క కురుమకు కూడా దక్కని ఎమ్మెల్యే టికెట్
### - రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న కురుమ కులస్తులు
### - జనగామ జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచ రాములు



**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

జనగామ పట్టణ కేంద్రంలో కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచ రాములు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కులాల వారిగా చూసుకుంటే అత్యధిక జనాభా ఉన్న కురుమ కులస్తులకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం కేసీఆర్ దొర అహంకారానికి నిదర్శనం పట్టేలా ఉంది అని అన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మన కులానికి బారాస పార్టీ ఒక్క ఎమ్మెల్యే టిక్కెట్ కూడ కేటాయించలేదన్నారు. కేసిఆర్ కి కురుమలు అంటే లెక్కలేదని, ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీలో ఉంటున్న కురుమ సంఘం నాయకులు ముందు గ్రామ స్థాయిలో, మార్పు రావాలి. మన కులాన్ని విస్మరించిన బారాస పార్టీని విడనాడాలి, బారాస పార్టీకి కురుమలు ఎవరూ ఓటు వేయవద్దు.రాష్ట్రంలో ఉన్న కురుమలు అందరూ మూకుమ్మడిగా బి.ఆర్.ఎస్. పార్టీకి రాజీనామాలు చేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కురుమ కులస్తులు చేసిన ఉద్యమం ఎంతో గొప్పదని, ప్రతి గ్రామం నుండి కురుమ సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర%శీ% కోసం పోరాడి సాధించుకున్నారు అనే విషయాన్ని గుర్తు చేశారు. కురుమ కులస్తులు తెలంగాణ ఉ ద్యమ సమయంలో గొర్లతో రోడ్లెక్కి ధర్నా చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే ఈ రోజు పదవులు మాత్రం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షుడు, లీగల్ సెల్ నాయకులు ఆలేటి సిద్ది రాములు, జనగామ జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మోటే శ్రీనివాస్, కురుమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు నోముల సోమయ్య, బోరెల్లి సిద్ధులు, పిక్క బీరప్ప, దేవర సత్తయ్య, మోటే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సారూ...మీ మాట నీటి మీద రాతేనా

### - ఔట్ సోర్సింగ్ వద్దు..పర్మినెంట్ చేస్తానన్న ఆనాటి మాట ఏమైంది
### - టీపీసీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ కోట నీలిమ

**సనత్ నగర్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

ఎన్నికల ముందు తాయిలాలు ప్రకటించే సీఎం కేసీఆర్, తీరా అధికారంలోకి వచ్చాక.. ఏరు దాటాక తెప్ప తగలపెట్టినట్లు..ఇచ్చిన హామీలన్నీ మరిచిపోవడం సరికాదని, జీ.హెచ్.ఎమ్.సీ. ఔట్ సోర్సింగ్ సిబ్బందికిచ్చిన మాట ప్రకారం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ డాక్టర్ కోట నీలిమ డిమాండ్ చేశారు. తమను రెగ్యులరైజ్ చేయాలన్న డిమాండ్ తో గత ఐదు రోజులుగా జీ.హెచ్.ఎమ్.సీ. ఔట్ సోర్సింగ్ సిబ్బంది చేస్తున్న దీక్ష శిభిరాన్ని మేకలమండిలో ఆమె సందర్శించి, వారికి తమ సంఘీభావం తెలిపారు. ఔట్ సోర్సింగ్, ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. సమ్మెకు దిగిన సిబ్బందికి మున్సిపల్ మంత్రి కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత 5 రోజులుగా సమ్మె చేస్తున్నా స్థానిక మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా పాండమిక్ లో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఉద్యోగులను విస్మరించడం తగదన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్



ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ సంఘాల నాయకులు వై. కృష్ణ మాట్లాడుతూ.. క్రమబద్ధీకరణ సాధించే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రకటించారు. సమ్మె చేస్తున్న ఉద్యోగులను పోలీసులు, జీ.హెచ్.ఎమ్.సీ అధికారులు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె చేస్తున్న తమకు వేతనం కూడా ఇవ్వడం లేదని అన్నారు. కార్యక్రమంలో బన్సీలాల్ పేట్ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నస్రిన్ బేగం, నార్త్ జోన్ నాయకులు మధు, జి ఎల్ రమేష్ బాబు, చిరంజీవి, షాహిద్ బేగం పాల్గొన్నారు.

# చదువుతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన కవలలు

**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**





జనగామ జిల్లా ఓబుల్ కేశవాపురం వాస్తవ్యులు, జనగామ ప్రగతి నగర్ లో నివాసి తుర్కపల్లి యాదగిరి సంధ్యారాణి దంపతులు రాబోయే తరాలకు ఎంతో ఆదర్శనీయంగా నిలిచారు. తమకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని ఎన్నడు చెదిరిపోకుండా వారిని చదువులో ఎంతో అత్యున్నత స్థాయికి చేర్చాలని భావించిన తల్లిదండ్రుల కలను సాకారం చేసిన కవల ఆడ పిల్లలు అనోజ్ఞ, మనోజ్ఞ అనోజ్ఞ ఐఐటి మద్రాస్ నుంచి బీటెక్ పట్ట పట్టపుచ్చుకొని ప్రముఖ టాటా సంస్థ గ్రూప్లో ఉద్యోగం సాధించింది. అదేవిధంగా మనోజ్ఞ ఐఐటీ బాంబే నుంచి బీటెక్ పట్టాపుచ్చుకొని ఆదాని గ్రూప్స్ లో ఇంజనీర్



గా జాయిన్ అయింది వీరికి ఆర్థికంగా మానసికంగా ప్రోత్సహించిన డాక్టర్ పగిడిపాటి దేవయ్య రుద్రమదేవి యుఎస్ఎ నాదం వారి ఆర్థిక సహకారంతో అనోజ్ఞ, మనోజ్ఞ విజయవంతంగా గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేసి కాన్వకేషన్ ద్వారా పట్టా అందుకున్నారు. టాటా ఆదాని గ్రూప్లో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించడానికి సహకరించిన డాక్టర్ పగిడిపాటి దేవయ్య రుద్రమదేవి యుఎస్ఎ నాదం వారి ప్రోత్సాహకానికి ఆ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.



**మల్లాపూర్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణలో బిఆర్ఎస్ బీజేపీలు విఫలంతో పాటుగా కోరుట్ల అభివృద్ధి కూడా అసాధ్యం ఏడో నిరసన పాదయాత్రలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు. కోరుట్ల ఎమ్మెల్యేగా జువ్వాడి నర్సింగరావు గెలుపే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకి మొదటి బీజం – ఏడో నిరసన పాదయాత్రలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు. కల్వకుంట్ల సంజయ్ కి 2009 నుంచి జాడలేని సమాజ సేవ, ప్రజా సంబంధాలు 2022 నుంచి ఎందుకు అనేది కోరుట్ల ప్రజానీకంకు అర్థం అయింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ కర్మాగారం మూసివేసి ఎనిమిది సంవత్సరాలు అవుతుందని దీనికి నిరసనగా రైతులు, ఫ్యాక్టరీ ఉద్యోగుల కార్మికుల పక్షాన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు నిలబడి షుగర్ ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా ధర్మారం గ్రామం నుంచి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు పెద్ద ఎత్తున ఏడో నిరసన పాదయాత్ర నిర్వహించారు. ఎన్నికల సమయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని కచ్చితంగా తెరిపిస్తానని వాగ్దానం ఇచ్చి రైతులను, కార్మిక కర్షకులను రైతు కూలీలకు నమ్మించి గెలిచిన తర్వాత ఏమి చేశాడు అనేది అందరికీ విదితమే అని అన్నారు.. కోరుట్ల ఎమ్మెల్యేకు కమిషన్ల కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ, తనయుడు కల్వకుంట్ల సంజయ్ పొలిటికల్ ప్రమోషన్ మీద ఉన్న ఆసక్తిలో శ్రద్దలో ఒక్క శాతం కూడా ఫ్యాక్టరీ పునరుద్ధరణ మీద గానీ మన కోరుట్ల అభివృద్ధి మీద లేదనే విషయం ప్రజలకు స్పష్టంగా అర్థం అయిందని అన్నారు. గతంలో ఇక్కడి నుండి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన కల్వకుంట్ల కవిత కూడా షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి నెరవేర్చకపోవడంతో ఈ ప్రాంత రైతులు తదుపరి ఎంపీ ఎన్నికల్లో కవితకు తగిన బుద్ధి చెప్పారనే విషయాన్ని మరవద్దని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ బీజేపీ అభ్యర్థులను చెరుకు రైతులు ఖచ్చితంగా రాజకీయంగా సమాధి చేయడం తథ్యమని అన్నారు. యూత్ కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే ఎంపీ సీఎం దద్దమ్మ పాలనకు నిరసనగా సీఎం కేసీఆర్, నిజామాబాద్ ఎంపీ అరవింద్,ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు...ఈ నిరసన పాదయాత్రలో కోరుట్ల మెట్పల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు కోరుట్ల మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోరుట్ల మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మైనారిటీ నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ సి సెల్ అధ్యక్షులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు ఉ ప సర్పంచులు ఎంపీటీసీ లు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు రైతు నాయకులు, రైతులు, వివిధ హెూదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గా రాచపల్లి సాగర్



**జమ్మికుంట ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘంలో గత కొంత కాలంగా పని చేస్తూ జమ్మికుంట మండల కన్వీనర్ గా పని చేసి జమ్మికుంట మండల అధ్యక్షునిగా చురుకైన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకొని వివిధ హెూదాలో పని చేసినారు మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన సాగర్ మొదటి నుండి కూడా అంబేద్కర్ ఆలోచన విధానంలో పనిచేయుటకు ఆసక్తిని చూపిస్తూ అంచెలు అంచెలుగా ఎదిగిన సాగర్ పని తీరును గుర్తించి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జల కాంతం గారు నియామక ధ్రువీకరణ పత్రం అందించడం జరిగింది హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా నియమించడం జరిగినది ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని విస్తరంప చేసి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తానని అన్నారు నా యొక్క నియమకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు మరియు జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరీ సురేందర్, జిల్లా అధ్యక్షులు సముద్రాల అజయ్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు, జిల్లా అధికార ప్రతినిధి కొండ్ర సంపత్, జిల్లా కార్యదర్శి సలీగంటి సతీష్,నాయకులు మొలుగూరి రాజేందర్, కొలుగూరి రవిందర్, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ లో మినిష్టర్ క్యాంప్ కార్యాలయంలో రాష్ట సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు 7వ సారి ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్

## మెరుగైన చికిత్స కోసం ఎల్వోసి అందజేసిన మంత్రి కొప్పుల



**జూలపెల్లి ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

పెద్దపల్లి జిల్లా ధర్మపురి నియోజకవర్గం జూలపెల్లి మండలం అబ్బాపూర్ చెందిన సి. సంధ్యా నిమ్స్ హాస్పిటల్. లో మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ 1లక్ష 50 రూపాయల ఎల్వోసీ మంజూరు చేయించారు. ఎల్ఓసి కాపీని సంధ్య కుటుంబ సభ్యులకు మంత్రి సోమవారం హైదరాబాద్ లో అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి మనో ధైర్యం చెప్పారు. నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు ఎల్ఓసి మంత్రి మంజూరు చేశారని మంత్రి కొప్పుల ఈశ్వర్ మేలు మర్చిపోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**హుజురాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

జమ్మికుంట మండల కేంద్రం గంగ్రపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల, హుజురాబాద్.లోని ఇంటర్మీడియట్ ఎంపీసీ %డ% బైపీసీ మొదటి సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ మంజుల ఒక ప్రకటనలో కోరారు. కళాశాలలో ఎంపీసీ గ్రూప్ లో ఎస్సీ- 11, ఎస్సీ సి- 01,బిసి- 0,ఎస్టీ- 01, ఓసీ- 00 మైనారిటీ 01 మరియు బైపీసీ గ్రూప్ లొ ఎస్సీ- 06,ఎస్సీ సి-01, బిసి- 1,ఎస్టీ- 00, ఓసీ- 01 మైనారిటీ 01 విభాగాలలో సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 24 రోజు లోపు కళాశాలకు వచ్చి ప్రిన్సిపాల్ ను సంప్రదించగలరని ప్రకటనలో కోరారు.

# నిరంకుశం ప్రజాస్వామ్యాన్ని దహిస్తుంది!

ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా..ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని మలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ మహాశయుడు కూడా ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. నిజానికి ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావ రణం లేకుండా పోతోంది. నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తు న్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలా మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ,మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమీచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని కెసిఆర్ తరచూ మండిపడుతుంటారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచిది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. మోడీయే కాదు, తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్, జగన్‌లు కూడా అహంకారంలో తక్కువేమీ తినలేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. ఇటీవల మరణించిన ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు కూడా కెసిఆర్ ఇంటర్వ్యూ ఇవ్వలేదన్న ప్రచారం ఉంది. ఇది నిజంగా బాధపడే విషయం. తెలంగాణ కోసం గజ్జెకట్టి ఊరూరా పాటలు పాడి జనాలను చైతన్యం చేసిన గద్దర్‌కే ఇంతటి అవసమానం ఎదురవుతే ఎలా? కోదదండరామ్ కావచ్చు..మరెవరైనా కావచ్చు ప్రజా సమస్యలపై నేరుగా కలిసే అవకాశం లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లు తీసేస్తూ మాట్లాడుతున్నారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానా ను ఊడ్చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలు కాలు బయటపెడితే అరెస్టులతో బెదిరిస్తున్నారు. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. అందుకే ప్రజల ఆవేదనలు మీడియా కథనాలుగా ప్రచిరించినా, ప్రసారం చేసిన తట్టుకోలేక పోతున్నారు. వ్యతిరేకంగా కథనాలు రావడానికి ఇష్టపడడం లేదు. అందుకు ప్రధాన కారణం వారి వ్యవహారశైలి తప్ప మరోటి కాదు. పారదర్శకత లేకుండా, ఇష్టారాజ్యంగా, పాలన సాగిస్తున్న నేతలు అహంకారాన్ని వీడాకుంటే ప్రజలు ఎప్పుడో ఒకప్పుడు గుర్తించి, తమకు అవకాశం వచ్చినప్పుడు చూసుకుంటారు. ఒంటి స్తంభపు మేడలో నివసిస్తూ ఎవరిని దగ్గరకు రాకుండా చేస్తున్నారు. వ్యతిరేకంగా వార్తలు రాసినంత మాత్రాన వారిని బద్ధ శత్రువులుగా పరిగణించడం ఏ తరహా ప్రజాస్వామ్యమో వీరు చెప్పాలి. అహంకార పూరితంగా ప్రవర్తిస్తున్న నేతలకు ప్రపంచంలో ఆయా దేశాల్లో ప్రజలు బుద్ధి చెబుతూనే ఉన్నారు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుంటారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే పార్టీ ఐదు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ఈ అసెంబ్లీ ఎన్నికలు 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్ లాంటివి కావడంతో బీజేపీ దక్షతకు అత్యంత కీలకం కానున్నాయి. 2024లో జరగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుస్తామని ఎర్రకోట మీదుగా సవాల్ విసిరారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## అపాయం లో ఉపాయం



విటలా పురము అనే ఊరులో ఒక చిన్న ఇల్లు ఉంది.అందులో ఒక బామ్మ నివసిస్తుంది.ఊరి పక్కన ఒక అడవి ఉన్నది. అందులో ఒక సింహం ఉంది. ఒకరోజు బామ్మ కట్టెలు ఏరుకోడానికి అడవికి వెళ్ళింది. అప్పుడు బామ్మ కు సింహము కనిపించింది.

సింహాన్ని చూసి ఏమి చేయాలో అర్థం కాక అటు ఇటు చూసింది.అప్పుడే బామ్మ కు ఒక ఉపాయం వచ్చింది. పక్కనే ఒక చెట్ల పొద చాటుకు వెళ్లి దాక్కుంది.సింహము ఆకలితో గట్టిగా అరుస్తూ బామ్మ ఇంటికి వెళ్ళింది.

బామ్మ కట్టెలు తీసుకుని ఇంటికి వెళ్లేసరికి ఇంటి ముందు సింహము కనిపించింది. దాన్ని చూసి బామ్మ ఊరిలోనికి వెళ్ళి, ప్రజలను తీసుకువచ్చింది. ప్రజల చప్పుడు విని సింహం పరుగెత్తింది. సింహాన్ని అందరు తరిమి కొట్టారు.

సింహం అడవిలోకి పరుగెత్తింది. ప్రజలు వెంట పడి తరిమారు. సింహం పరిగెత్తి పరిగెత్తి ఒక బావిలో పడింది. ప్రజలు అడవి అధికారులకు ఫోన్ చేసి చెప్పారు. వారు వచ్చి సింహాన్ని జూకు తీసుకెళ్లారు. అప్పటి నుండి బామ్మ సంతోషంగా ఉంది.

నీతి : ఉపాయంతో అపాయాన్ని తప్పించుకోవాలి.

**– మల్లుగారి అక్షయ, 6వ తరగతి**
**జక్కాపూర్ ఉన్నత పాఠశాల**
**సిద్దిపేట జిల్లా. 9959007914**

## మార్గ దర్శి ...మా 'స్టార్'




నాకు ఊహ తెలిసినప్పటి నుంచి చాలా కాలం వరకు నేను మా నాన్న లాగా ఆటో డ్రైవర్ అవ్వాలని కలలు కనేవాడిని. స్కూల్ లో తప్ప నన్ను ఎవ్వరు పెద్దయ్యాక ఏమి అవుతావు..? అని ఎప్పుడు అడగలేదు. రాజగోపాలపేట ప్రభుత్వ బడి నా ఆలోచనలను, నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది.

దుర్గయ్య సార్ గారు మాకు హిందీ భాష భోధిస్తూనే బడిలో గ్రంధాలయమును కూడా నడిపేవారు.అందరిని పుస్తక ప్రపంచానికి పరిచయం చేసారు.ప్రతి రోజు వార్తా పత్రికలు చదవమని,వ్యాసాలు రాయమని, ఉపన్యాసాలు ఇవ్వమని, సైన్స్ ఫేర్ లో పాల్గొనమని, ఇంగ్లీష్ నేర్చుకొమ్మని, జి. కె. పోటీలలో పాల్గొనమని మమ్మల్ని ప్రోత్సహించేవారు.

సార్ మా పాఠశాలలో మా విద్యార్థుల చేతనే అక్షర అనే ఒక పక్ష పత్రిక ప్రారంభించి నడిపించారు. బాల విలేకరులుగా నేను నా మిత్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనే వాళ్ళము. అందరికి బడి అంటే భయం పోయి, ఉత్సాహంతో సహపాఠ్య కార్యక్రమాలు మరియు చదువులో పోటీ పడే వాళ్లము.

మా దుర్గయ్య సార్ గారు మరియు ఇతర గురువులు నా అభివృద్ధికి ఎంత శ్రమించారో చూసాను.ఆ శ్రమ యొక్క ఫలితాన్ని నేడు నేను సంపూర్ణంగా అనుభవిస్తున్నాను. నేను కూడా సమాజ హితం కోసం ఏదైనా చేయాలి అని నిర్ణయించుకున్నాను. సార్ తో కలిసి అక్షర సేద్యం ఫౌండేషన్ ద్వారా పిల్లలను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించాము. అదే సమయంలో పిల్లల అభివృద్ధి కోసం పాటుపడుతున్న చాలా మంది ఉపాధ్యాయుల గురించి తెలుసుకున్నాము. వారికి కూడా సన్మానము చేసాము. మా సార్ తో కలిసి నా లాంటి విద్యార్థుల కోసం పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ముఖ్యంగా మా దుర్గయ్య సార్ బహుముఖ ప్రజ్ఞాశాలి. భోధించేది హిందీ భాష అయినా మాతృభాష పట్ల ఎనలేని మమకారం కలిగి ఉంటారు. తెలుగు లో సార్ సాహిత్యం ఒక ప్రత్యేకమైన స్థానం కలిగినది.మా దుర్గయ్య సార్ రాసే కవితలు, వ్యాసాలు , బాలల కథలు, పెద్దల కథలు ప్రక్రియ ఏదైనా కావచ్చు సార్ అక్షరాల్లో సాధారణ పల్లెటూరి మానవుడి జీవితం ఇమిడి ఉంటుంది. ఆ అక్షరాలు నా జీవితం నుండే పుట్టాయి అని ప్రతి ఒక్కరు జ్ఞాపకాలు నెమరు వేసుకునేట్టు ఉంటాయి.

మా సార్ సాహిత్యం, ప్రతి మనిషికి కష్టాలు సహజం, కష్టపడితేనే విజయం సాధిస్తాం అనే ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుంది. సహజత్వం ఉన్నతమైనదని ఆర్భాటాలు ఆశాశ్వతమనే జ్ఞానోదయాన్ని కలిగిస్తుంది. సార్ సాహిత్యం సమాజాన్ని నిరంతరం ప్రశ్నిస్తోంది, బాధ్యతలను గుర్తుచేస్తుంది, ఆలోచింపచేస్తుంది, ప్రకృతి ఆరాధనే మన బతుకు దెరువు అంటుంది. అందుకే దుర్గయ్య సార్ మా ప్రియ గురువు అయ్యి తన బాటలో మమ్మల్ని నడిపిస్తున్నాడు.

దుర్గయ్య సార్ గారు నాకు అప్పటి నుండి ఇప్పటికి ఒక మార్గదర్శిలాగా ఉన్నారు, నా జీవితంలో ఎదురైన ప్రతి ఒడిదుడుకులో సార్ నాకు అండగా తోడుగా నిలిచారు. నా విజయాన్నీ పుత్రోత్సాహం లా భావించారు. సార్ యొక్క ఈ దాపటెద్దు పుస్తకాన్ని సమర్పించడం ఒక చిన్న గురు దక్షిణ మాత్రమే.


మా దుర్గయ్య సార్ గారికి మరియు సార్ వలె ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఒక ఉపాధి మార్గంగానే కాకుండా విద్యార్థుల ఉన్నతి కోసం నిస్వార్థంగా శ్రమిస్తున్న గురువులందరికి నా పాదాభివందనాలు !!

**గుజ్జు అశోక్ కుమార్, బెంగుళూరు.**

## నిజాం వ్యతిరేక పోరాట యోధుడు

# కందిబండ రంగారావు

### ఆగస్టు 23...కందిబండ రంగారావు వర్థంతి


కందిబండ రంగారావు

కందిబండ రంగారావు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటం చేసిన కరుడుగట్టిన స్వాతంత్ర్య సమర యోధుడు. ఖమ్మం జిల్లా లోని వైరా మండలం, సిరిపురం (కనకగిరి) గ్రామంలో 1907, సెప్టెంబర్ 26న రంగారావు జన్మించారు. చేయని హత్యకు మరణ శిక్ష విధించబడి, మృత్యువు అంచుల్లోకి వెళ్లి చివరి క్షణంలో, అదృష్ట వశాత్తూ, తల రాత మార్చబడి, తిరిగి స్వేచ్ఛా వాయువులు పీల్చిన అరుదైన స్వాతంత్ర్య సమర యోధుడు కందిబండ రంగారావు. నిజాం పాలనలో ఒక ముస్లిం హత్య కేసులో ఇరుక్కున్న ఆయనకు ఉరిశిక్ష పడే ప్రమాదం నుంచి మరొక ముస్లిం అది కూడా ఒక యువతి, హతుని భార్య మానవత్వంతో సాక్ష్యం చెప్పి, ప్రాణ భిక్ష పెట్టిన అరుదైన సంఘటన ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ విశేషం.

రంగారావు 1927లో నిజాం కళాశాల నుండి బి.ఏ. డిగ్రీ పూర్తిచేశారు. అలా రంగారావు ఖమ్మం జిల్లాలో ప్రప్రథమ పట్ట భద్రుడుగా గుర్తింపు పొందారు. ప్రజాసేవ చేయాలని భావించి, అందుకు అనువైనదిగా ఎంచి సిరిపురం గ్రామంలోనే స్థిరపడ్డారు. వంశపారం పర్యంగా వస్తున్న గ్రామాధికారి వృత్తిలో, గ్రామ కరణంగా అధికారిక విధులను నిర్వర్తిస్తూండే వారు. గ్రామ సర్పంచ్‌గా వైరా పంచాయతీ సమితి ఉపాధ్యక్షులుగా, తెలంగాణ గ్రామాధికారుల సంఘం అధ్యక్షులుగా ఆయన పనిచేసారు.

1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రంగారావు మాత్రమే కాదు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులంతా పాల్గొని పోలీసుల లాఠీ దెబ్బలు తినటమే కాకుండా జైలు శిక్షలను కూడా అనుభవించారు.

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రంగారావు తీవ్ర పోరాటం చేసారు. ఆ సమయంలో ఉప్పల మడక గ్రామానికి చెందిన ఇబ్రహిం అనే ముస్లిం వ్యక్తిని హత్య చేసారనే ఆరోపణ చోటు చేసుకుంది. అందుకు ఆయన అరెస్టయ్యారు. నేరం చేశారని ఆఖరుకు రంగారావును ఉరికూడా తీస్తారని వార్త దావానంలా వ్యాపించింది. ఆ వార్తను నమ్మిన ఆయన కుటుంబ సభ్యులు చేసేది లేక, ఉరి శిక్ష ఖాయమని నమ్మి, అంత్య క్రియలకు కూడా సిద్ధపడ్డారు.

ఆయన పార్థివ శరీరాన్ని తీసుకొద్దామని వరంగల్ సెంట్రల్ జైలుకు వెళ్లినప్పుడు ఆయనను ఉరి తీయ లేదని, ఆయన బ్రతికే ఉన్నారని తెలిసింది. ఉరి తీయడానికి తీసుకెళ్లే ముందు నిజాం ప్రభుత్వంలో హోంశాఖ కార్య దర్శిగా పనిచేస్తున్న ఆయన క్లాస్‌మేట్ డా.అహ్మద్ తన మిత్రుడిని ఉరి తీయ కుండా అడుకున్నట్టు తెలుసు కుని సంతోషించారు. హత్య కేసులో, విచారణలో హతుని భార్య తన భర్తను రంగారావు హత్య చేయ లేదని సాక్ష్యం ఇవ్వడంతో బతికి బయట పడ్డారు. ఆరునెలల తర్వాత వరంగల్ సెంట్రల్ జైలు నుండి రంగారావు విడుదల అయినారు. రంగారావు తన స్వగ్రామమైన సిరిపురంలో 1987, ఆగష్టు 23వ తేదీన మరణించారు.


రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## శిశు మరణాలు దేశ భవితకు శాపాలు..!

ప్రతి వెయ్యి మంది జన్మించిన 5 ఏండ్ల లోపు శిశువుల్లో మరణించిన వారి సంఖ్యను శిశు మరణాల రేటు(ఇన్ఫాంట్ మోర్టాలిటీ రేట్, ఐయంఆర్)గా వర్ణిస్తారు. దేశ శిశు మరణాల రేటు ఆధారంగా ఆ దేశ ప్రజల ఆరోగ్య సంక్షేమం ఉంటుందని మనకు తెలుసు. ఇటీవల విడుదల చేసిన రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం ప్రస్తుత శిశు మరణాల రేటు 28 (ప్రతి 1000 శిశు జననాల్లో 28 మరణాలు) ఉందని తెలుస్తున్నది. గత వివరాల ప్రకారం భారత దేశ శిశు మరణాల రేటు 44 నుంచి నేడు 28కి తగ్గించడం కొంత విజయమే అయినా ఈ సమస్యను ప్రధానమైందని తలచి మరింత కృషి చేయాల్సి ఉందని గమనించాలి. యూనిసెఫ్-2020 నివేదిక ప్రకారం శిశు మరణాల రేటు అతి తక్కువగా ఉన్న దేశాల జాబితాలో 1.54తో ఐస్‌లాండ్, 1.56తో సాన్ మరీనో, 1.65తో ఎస్టోనియా, 1.76తో స్లోవియా, 1.79తో నార్వే,1.82తో జపాన్, 1.85తో సింగపూర్, 1.88తో ఫిన్‌లాండ్, 1.95తో మాంటెనిగ్రో, 2.15తో స్వీడెన్‌లు ఆదర్శంగా నిలుస్తున్నాయి. 2022లో ప్రపంచ దేశాల సగటు శిశు మరణాల రేటు 27 ఉంది. అత్యధిక శిశు మరణాల రేటు నమోదైన దేశాల జాబితాలో సియెరా లియోన్‌లో 80, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్‌లో 76, సొమాలియాలో 73, నైజీరియాలో 72, కాంగోలో 64, సౌత్ సూడాన్‌లో 63, మాలిలో 59 అగ్రభాగాన నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా 5 ఏండ్ల లోపు వయస్సు ఉన్న శిశువుల్లో ఏడాదికి 4 మిలియన్లు (75 శాతం) మరణాలు నమోదు అవుతున్నాయి. 2020లో తొలి మాసంలోనే 2.4 మిలియన్లు, 1 మిలియన్ తొలి గంటలో (5 ఏండ్ల లోపు మరణాల్లో 47 శాతం) శిశు మరణాలు నమోదు కావడం విచారకరం. ఆఫ్రికన్ ప్రాంతంలో ఏడాది లోపు శిశువుల మరణాల రేటు 52 ఉండగా, యూరోప్ ప్రాంతంలో 7 ఉన్నది. గ్రామీణ భారతంలో ఐయంఆర్ 48 నుంచి 31 వరకు, పట్టణాల్లో 29 నుంచి 19 వరకు తగ్గడం గమనించారు. అంతర్ రాష్ట్రాలు, పట్టణాలు, గ్రామాల మధ్య శిశు మరణాల రేటులో వ్యత్యాసాలు కొన్ని ప్రమాదకర వాస్తవాలను వెల్లడిస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా శిశు మరణాల రేటు తగ్గినా ప్రతి 36 మంది శిశువుల్లో ఒకరు ఏడాది లోపు మరణించడం గమనించారు. భారతదేశంలో క్రమంగా శిశు మరణాల రేటు తగ్గినప్పటికీ మన ఇరుగుపొరుగు దేశాలతో పోల్చితే మనం వెనుకబడి ఉన్నామని తెలుస్తున్నది. బంగ్లాదేశ్, నేపాల్‌లలో ఐయంఆర్ 24, భూటాన్‌లో 23, శ్రీలంకలో 6 ఉండగా పాకిస్థాన్‌లో మాత్రం 56 వరకు ఉండడం గమనించాలి. పెద్ద దేశాలైన బ్రెజిల్, చైనాల కన్న భారత శిశు మరణాల రేటు ఎక్కువగా ఉందని తెలుస్తున్నది. భారత రాష్ట్రాల్లో అత్యల్ప ఐయంఆర్ మిజోరాంలో 3, కేరళలో 6 నమోదైంది. చిన్న రాష్ట్రాల్లో శిశు మరణాలు తక్కువగా నమోదు కావడం గమనించారు. యంపిలో 43, యూపిలో 38, ఛత్తీస్‌ఘడ్‌లో 38, బీహార్‌లో 27, ఝార?ండ్‌లో 25 శిశు మరణాల రేటు అధికంగా ఉండడం విచారకరం. దేశంలో తొలి పుట్టిన రోజు ఉత్సవాలు జరుపుకోకుండానే శిశువులు తుది శ్వాస విడవడం గర్హనీయం. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం భారతీయ శిశువుల్లో పోషకాహారలోపం అధికంగా ఉండడంతో సాధారణ బాల్య జబ్బులైన డయేరియా, న్యుమోనియా, మలేరియా లాంటి అనారోగ్యాలకు కూడా శిశు మరణాలకు బలికావడం జరగడం సోచనీయం. పోషకాహారలోపంతో వ్యాధినిరోధకశక్తి పడిపోవడం, మరణాల రేటు పెరగడం సహజంగా జరుగుతోంది. 2022లో ఆంధ్రలోనా 24, తెలంగాణలో 21 శిశు మరణాల రేటు ఉండడం విచారకరమే. 2021లో దేశంలో ఐయంఆర్ 30 ఉండగా పట్టణాల్లో 20, పల్లెల్లో 34గా నిర్ధారించబడింది. తెలంగాణలో శిశు మరణాల రేటు 23 (గ్రామీణంలో 26, పట్టణాల్లో 18), ఆంధ్రప్రదేశ్‌లో 25 (గ్రామీణంలో 28, పట్టణాల్లో 19గా నమోదైంది. 2018లో ఐయంఆర్ దేశంలో 32, తెలంగాణలో 27, ఆంధ్రప్రదేశ్‌లో 29గా నిర్ధారిణచబడిన విషయం మనకు తెలుసు. 2014లో తెలంగాణలో ఐయంఆర్ 39 ఉండేదని గమనించాలి. తెలంగాణలో మాతశిశు సంక్షేమశాఖ చేపట్టిన చర్యలతో ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రసవాలు పెరగడం, మాతాశిశు ఆరోగ్యం కొంత మరుగు పడడం గమనించబడింది.

ప్రజా మంటలు
రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమైల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.

# ప్రవిత్ర దేవాలయం చుట్టూ అపవిత్ర కార్యక్రమలేనా..?

## కరీంనగర్ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణ దుస్థితి పట్టదా..?








జరిమనగర్ ఆగస్ట్ 22 (ప్రజా మంటలు) : కరీంనగర్ పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం అటు మున్సిపల్ కార్యాలయానికి,ఇటు జిల్లా పలనాధికారి అధికారి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న పవిత్రమైన వెంకటేశ్వర స్వామి దేవాలయం. నిత్యం వందలాది మంది వచ్చే వెంకటేశ్వర స్వామి దేవాలయం అపవిత్రంగా మారుతుంది ముఖ ద్వారం ముందు మద్యపాన ప్రియులు అడ్డంగా మారింది ఎక్కడపడేసిన చెత్త అక్కడే పడేసి ఉంటుంది. అపరిశుభ్రతకు అడ్రస్ గా మారింది వెంకటేశ్వర స్వామి దేవాలయం. దీనికి తోడు ఈప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. నిత్యం చాలా మంది ఎదురుగా ఉన్న కూరగాయల మార్కెట్ లో కూరగాయలు కొనుక్కొని, ఇటు దైవదర్శనంకు వస్తుంటారు. అయితే దేవాలయ ప్రవేశద్వారం ముందే మద్యపానం సేవించి, అడ్డుగా పడుకోవడం, మిక్షాటన చేస్తున్నం అన్న నెపంతో, బిక్షగాళ్లు భక్తులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నా పట్టించుకొనే దిక్కులేదు. ఇక్కడ ట్రాఫిక్కు విధులు నిర్వహిస్తున్న పోలీసులు కూడా నామమాత్రం గానే ఉంటున్నారు. లాలిగాట అనేదే కనబడకుండా అన్నీ ఆక్రమించబడ్డాయి. ఎటు చూసినా రోడ్డుకు అడ్డంగా ఆటోలు, కూరగాయల బండ్లు కూరగాయ గంపలు దర్శనమిస్తున్నాయి. పాదాచారుయాలకై వేసిన పాదబాటలు, చిన్న చిన్న వ్యాపారులు వ్యాపారులు ఆక్రమించుకున్నా, ట్రాఫిక్ పోలీసులు కానీ మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని భక్తులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. దేవాలయ అధికారులు కానీఅటు మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో, పరిసరాలన్నీ దుర్గంధంతో కంపుకొడుతున్నాయని,ఈ దేవాలయ పవిత్రత కాపాడానికి అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

---

## (తెలుగువారు గర్వించదగ్గ తత్వవేత్త, బి ఎస్ రాములు 73 వ జన్మదిన సందర్భంగా, మరో గొప్ప తాత్వికుడు, దళిత మేధావి

# కత్తిపద్మారావు పంపిన అభినందనాపూర్వక శుభాకాంక్షలు

## సామాజిక శాస్త్రవేత్త బి.ఎస్. రాములు గారికి 75 వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు



సామాజిక తత్వవేత్త బిఎస్ రాములు గారు సామాజిక ఆర్థిక సాంఘిక సాహిత్య రంగాలలో విస్తృతమైన అధ్యయనం చేశారు. ఆయన నిరంతర అధ్యయనశీలి. హెగెల్ డైలెక్టిక్స్ శాస్త్రాన్ని సాకల్యంగా చదివారు. దాన్ని భారతదేశానికి అన్వయించి భారతదేశంలో ప్రధానమైనది కులం అని తేల్చారు. "గతి తర్క తత్వ దర్శన భూమిక" , గతి తార్కిక చారిత్రక భౌతిక వాద పరిశీలనలో అత్యున్నత గ్రంథాల్లో ఒకటిగా నిలిచింది. స్టాలిన్ గతి తార్కిక భౌతిక వాదం మీద ఒక గ్రంథం రాశారు. మావో వైరుధ్యాలు అనే గ్రంధాన్ని డైలెక్టికల్ మెటీరియలిజం మీద రాశారు. కారమ్ ఫోర్స్ డైలెక్టికల్ మెటీరియలిజం తో సామాజిక అంశాలను పరిశీలించి ఒక మహత్తర గ్రంథం రాశారు. అది ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందింది.

ఆ స్థాయిలో బిఎస్ రాములు గారు గతి తార్కిక భౌతిక వాదం కుల సమస్య మీద రాయగలిగారు. కారణం ఏమిటంటే ఆయన బేసికల్ గా ఫిలాసఫర్. జర్మన్ ఫిలాసఫర్స్ లో కాంట్, హెగెల్, కారల్ మార్క్స్ సమాజ వైరుధ్యాల మీద చాలా కృషి చేశారు. భారతదేశంలో ఇటువంటి కృషి తక్కువగా జరిగింది. నిజానికి సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్ ఆచార్య నాగార్జున , దిగ్నాగుడు , ధర్మకీర్తి రచనలు కూడా డైలెక్టిక్స్ తోనే నడిచాయి. భావ వైరుధ్యాలు, భౌతిక వైరుధ్యాలు, మానసిక వైరుధ్యాలు, సామాజిక వైరుధ్యాలు చర్చించటం ద్వారానే తత్వశాస్త్రం నిగ్గు తేలుతుంది. అది భారతదేశంలో ప్రధాన వైరుధ్యం కులం అని మహాత్మా జ్యోతిరావు ఫూలే, గులాంగిరిలో, అంబేద్కర్ కుల నిర్మూలన గ్రంథంలో చెప్పారు. దాన్ని భారతీయ కమ్యునిస్టు సిద్ధాంత కర్తలు నిర్లక్ష్యం చేశారు.

బి. ఎస్. రాములు గారి "గతి తర్క తత్వ దర్శన భూమిక" పై అంబేద్కర్ కుల నిర్మూలన ప్రభావం ఉంది. బి ఎస్ రాములు గారు కొండపల్లి సీతారామయ్య గ్రూపులో తాత్విక భావజాల నిర్మాణంలో ప్రధానంగా పాల్గొన్నారు. కేజీ సత్యమూర్తి గారు, దేవులపల్లి వెంకటేశ్వరరావు గారు, చంద్ర పుల్లారెడ్డి గారు, తరిమెల నాగిరెడ్డి గారు వీళ్లంతా కూడా నక్సల్ బరి ఉద్యమ ప్రతినిధులుగా భారతదేశంలో సాయుధ పోరాటం గూర్చి చాలా చర్చలు సాగించారు. కానీ ఈ చర్చల్లో ఎక్కడ కూడా ఫూలే, అంబేద్కర్ ల ప్రస్తావన రాకపోవడం ఆశ్చర్యమే. వీరందరూ కూడా చారుమజుందార్,కానూ సన్యాల్,రణధివే భావజాలాలకే పరిమితమయ్యారు.

బి ఎస్ రాములు గారు నక్సల్బరీ మూమెంట్ నుండి బయటకు వచ్చాక సీరియస్ గా ఆలోచించి ప్రధాన వైరుధ్యం కులం అని తేల్చారు. అది చాలా కొత్త పరిణామానికి దారి తీసింది. కారంచేడు ఉద్యమ ప్రభావం నక్సల్ బరీ అన్ని గ్రూప్ ల నుండి బయటకు వచ్చిన వారందరి మీద ఉంది. బిఎస్ రాములు గారి లాగా గతి తార్కిక చారిత్రక భూమిక అనే గ్రంధాన్ని ఎవరూ రాయలేదు. ఈ గ్రంథం ఆంధ్రదేశంలో సంచలనాలు కలిగించింది. బిఎస్ రాములు గారిపై హెగెల్ ప్రభావం బలంగా ఉంది. బౌద్ధ ప్రతీతి సముత్పాద ప్రభావం ఉంది. హెగెల్ ప్రభావానికి గురికాని జర్మన్ తత్వవేత్తలు ఎవరూ లేరు. ముఖ్యంగా మార్క్స్, ఏంగిల్.కూడా

చాలాకాలం ఆయన ప్రభావం లోనే ఉన్నారు. బి ఎస్ రాములు గారి మీద మహాత్మా ఫూలే, అంబేద్కర్ ప్రభావాలు కూడా బలంగా పడ్డాయి.

ఆ తర్వాత ఆయన బుద్ధుడిని, మహాత్మ ఫూలేని, అంబేద్కర్ ని సాకల్యంగా అధ్యయనం చేశారు. బి ఎస్ రాములు గారు ఎన్నో



సంస్థల నిర్మాత. సామాజిక విప్లవకారుడు. నాతో, దళిత ఉద్యమంతో కలిసి నడిచారు. అనేక సందర్భాల్లో ఆయన మమ్మల్ని ఉత్తేజపరిచారు. ముఖ్యంగా నా పుస్తకాలకు పీఠికలు ఆయన రాయడమే కాక ఆ పీఠికలను సంకలనంగా కూర్చి "యుగకర్త డాక్టర్ కత్తి పద్మారావు" అనే పుస్తకాన్ని నా 70వ జన్మ దినోత్సవానికి తీసుకురావడం ఆయన సౌహార్ద్రానికి నిదర్శనం.

**డైలెక్టిక్స్ లో ప్రధానమైనది చలనం.**

ముఖ్యంగా 75 ఏళ్లు వచ్చినా ఆయన నిరంతరం చెబుతూ, రాస్తూ, ఎన్నో కార్యక్రమాలకు హాజరవుతూ తపస్వి లా ఆయన జీవించారు. కొన్ని వందల మంది పుస్తకాలకు పీఠికలు రాసి ప్రోత్సహిస్తున్నారు. నిజానికి పుట్టక నిర్మాణంలో ఆయనది ఒక కొత్త బాట. ఆయనే స్వయంగా కర్షక్ చరిత,అనుపమ వంటి ప్రెస్ లకు హాజరై పుస్తక ముద్రణలో పాల్గొంటారు. ఆయనే గొప్ప ప్రూఫ్ రీడర్. తన పుస్తకాలన్నీ తానే ప్రూఫ్ చూసుకోగలరు. ఆయన ఎన్నో సంస్థలను నిర్మించడమే కాక వాటికి ప్రణాళికలు రచించారు. తెలంగాణపై విస్తృత అధ్యయనం చేసి ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు తీసుకొచ్చి తెలంగాణ సామాజిక ఆర్థిక సాంస్కృతిక విప్లవం కోసం ఆయన ఇంకా పోరాడుతున్నారు. బిఎస్ రాములు గారు గొప్ప స్నేహితులు. మానవతావాది. గొప్ప మనిషి. సౌశీల్య వంతులు. కులాన్ని కాదన్న వారెవరైనా విస్తరిస్తారు. కులం మనిషిని సంకుచితునిగా మారుస్తుంది. హెగెల్ డైలెక్టిక్స్‌లో విస్తృతాధ్యయనం దాగి ఉంది. ముఖ్యంగా ఆయన రీజన్, తర్కం, విశ్లేషణ సామర్థ్యాన్ని తన గ్రంథాల్లో వెలువరించారు. ఇంకా భారతదేశంలో హెగెల్ డైలెక్టిక్స్ మీద కృషి జరగాల్సి ఉంది. నేనొక విద్యార్థిగా నిరంతరం జర్మన్ ఫిలాసఫర్స్ ను చదువుతూనే ఉంటాను. బిఎస్ రాములు గారితో 33 ఏళ్లుగా దగ్గర దగ్గర రోజు ఏదో ఒక సమయంలో చర్చిస్తూనే ఉంటాను. ఆయనలో ఇండెప్త్ నాలెడ్జ్ ఉంది. అభివ్యక్తి సామర్థ్యం, ముద్రణ సాంకేతికత ఉంది. మన తరంలో ఆయనతో స్నేహితునిగా మనము ఉన్నామని చెప్పుకోవడం ఓ గొప్ప విషయంగా భావిస్తున్నాను. ఆయన మా కుటుంబ స్నేహితులు. ఉద్యమ స్నేహితులు. నా రచనా క్రమానికి ప్రోత్సాహకులు, ప్రేరకులు. వారి 75 వ జన్మదినం సందర్భంగా వారి.జన్మదినోత్సవానికి శుభాభినందనలు తెలుపుకుంటున్నాను.


ఇట్లు,
మీ ఆత్మీయులు,
డాక్టర్ కత్తి పద్మారావు.
లుంబిని వనం, అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్, అంబేద్కర్ కాలనీ,
పొన్నూరు పోస్ట్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 9849741695.


---

## నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ ఈసారైనా పూర్తయ్యేనా?



తెనాలి: నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు ఎట్టకేలకు పున:ప్రారంభమయ్యాయి. ఈ దఫా అయినా పూర్తి చేస్తారో, హడావుడి చేసి వదిలేస్తారో చూడాలి. కేవలం ఏడెని మిది కిలోమీటర్ల మేర నిర్మించాల్సిన రోడ్డు విస్తరణ పనులు దాదాపు పదేళ్ళ నుంచి సాగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ అధి కారంలో ఉండగా ప్రారంభించిన పనులు తదుపరి టిడిపి, ఆ తర్వాత వైసిపి అధి కారంలోకి వచ్చినా పూర్తి కాలేదు. ముచ్చ టగా ముగ్గురు ఎమ్మెల్యేలు మారినా పూర్తి కాని రోడ్డు నిర్మాణం, ఈ దఫా అయినా పూర్తి చేస్తారా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్త మౌతున్నాయి.విజయవాడ–చందోలు మార్గంలో ఆటోనగర్ నుంచి పెదరావూరు వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనుల వివరాలు..

తెనాలి పట్టణానికి పలు ప్రాంతాల నుంచి నిత్యం వచ్చి పోయే వారి సంఖ్య దాదాపు 40 వేల వరకు ఉంటుంది. విజయవాడ,మంగళగిరి, దుగ్గిరాల, వేమూరు,కొల్లూరు, చెరుకుపల్లి, పొన్నూరు, చందోలు,బాపట్ల తదితర ప్రాంతాల నుంచి వచ్చి పోయే వాహనాల రద్దీ దృష్ట్యా పెదరావూరు నుంచి నందివెలుగు వరకు రోడ్డు విస్తరణకు కాంగ్రెస్ హయాంలో అప్పటి శాసనసభ్యులు నాందెడ్ల మనోహర్ ప్రతి పాదించారు. రోడ్డుకు ఇరువైపులా కాలు వలు ఉండటంతో రివిట్‌మెంట్ లేక రోడ్డు కుంగిపోతున్న పరిస్థితిని అధిగమించేం దుకు పెదరావూరు నుంచి నంది వెలుగు వరకూ నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు సన్నాహాలు చేశారు. అనివార్య కారణాలతో దానిని పెదరావూరు నుంచి ఆటోనగర్ వరకు కుదించారు. ఈ పనులను ప్రారం భించిన మనోహర్ పెదరావూరు నుంచి ఆర్టీసి బస్టాండ్ వరకూ పూర్తి చేశారు. తదు పరి టిడిపి అధికారం లోకి రావడంతో ఆల పాటి రాజేంద్రప్రసాద్ హయాంలో బస్టాం డ్ నుంచి విఎస్సార్ కళా శాల వరకూ కొంత మేర పనులు చేశారు. అలా గే, విస్సార్ కళా శాల నుంచి ఆటోనగర్ వరకూ ఎడమవైపు రోడ్డు నిర్మా ణాన్ని పూర్తి చేశారు. మిగిలింది ఆటోనగర్ నుంచి విఎస్సార్ కళాశాల వరకూ రెండో వైపు రోడ్డు నిర్మాణమే. ఇం తలో ప్రభుత్వం మార డంతో వైసిపి అధి కారంలోకి వచ్చింది. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నేతృత్వంలో ఇప్పటికి దాదాపు నాలుగేళ్లు గడుస్తున్నా రోడ్డు నిర్మాణంపై ఏమాత్రం శ్రద్ధ చూపలేదు. దీంతో గతంలో నిర్మించిన రోడ్డుతో పాటు, నిర్మించాల్సి ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. గత ఏడాది వేస విలో రోడ్డు నిర్మాణ పనులు నామ మాత్రంగా చేశారు. తూర్పు కాలువ అం చున ఏర్పాటు చేసిన రిటెయినింగ్ వాల్‌కు, రోడ్డుకు మధ్య గ్రావెల్‌తో నింపి వది లేశారు. ఈ పరిస్థితుల్లో ఉన్న రోడ్డు కూడా పూర్తిగా దెబ్బతింది. కనీసం ద్విచక్ర వాహ నాలు కూడా నడిచేందుకు వీలులేని పరి స్థితి నెలకొంది. ఆటోనగర్ నుంచి తెనాలి చేరాలంటే రోడ్డు నరకప్రాయంగా మారింది.

---

## బడుల మనుగడ ప్రశ్నార్థకం?



పుట్టపర్తి:ఉమ్మడి జిల్లాలో పదిలోపు విద్యార్థుల హాజరు ఉన్న పాఠశాలల వివరాలను పంపాలని రాష్ట్ర విద్యాశాఖ నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి. వాటితోపాటు సదరు బడులకు కి.మీ దూరంలో ఉన్న యూపీ, ఉన్నత విద్యాసంస్థల వివరాలను పంపాలని కోరింది. ఈమేరకు అధికారులు గుర్తించారు. మరోవైపు కి.మీ సమీప దూరంలో ఉన్న పాఠశాలలు 91 వరకు ఉన్నట్లు వివరాలు సేకరించారు. అత్యధికంగా శ్రీసత్యసాయి జిల్లాలో 195, అనంతపురం జిల్లాలో 58 పదిలోపు విద్యార్థులు ఉన్న వాటిని తేల్చారు. కి.మీ పరిధిలో అనంతపురం జిల్లాలో 16 ఉండగా శ్రీసత్యసాయి జిల్లాలో 75 ఉన్నాయి. జిల్లాలో ఏకోపాధ్యాయ బడులు 583 ఉన్నాయి. ఇప్పటికే 3, 4,5 తరగతుల విలీనంతో…1, 2లో విద్యార్థుల్లేక ప్రాథమిక పాఠశాలలు వెలవెలబోతున్నాయి. ఈ పరిస్థితులను గుర్తించిన పిల్లల తల్లిదండ్రులు.. ప్రైవేటులో చేర్చడంతో ఈ దుస్థితి నెలకొంది. ఐదుగురు విద్యార్థులు ఉన్నా అన్ని తగరతుల పాఠాలను బోధించాల్సి రావడంతో ఉపాధ్యాయులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రస్తుతం పదిలోపు విద్యార్థులున్న బడి మరో విలీనం చేస్తే.. మూతబడిన స్కూళ్ల జాబితాలోకి మరో 195 చేరతాయి. దీంతో సర్కారు పాఠశాలలు మనుగడ ప్రశ్నార్థకంగా మారనుంది. గోరంట్ల మండలం ఎముకటగుట్టపల్లి ప్రాథమిక పాఠశాలకు గతేడాది 30 మంది వచ్చేవారు. ఈ ఏడాది ఆ సంఖ్య మూడుకు పడిపోయింది. గోరంట్ల దగ్గర కావడంతో చాలామంది ప్రైవేటులో చేరారు. ప్రస్తుతం ము గ్గురు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ పెట్లకుంటపల్లి ప్రాథమిక పాఠశాలకు గతేడాది 18 మంది వచ్చేవారు. ఈ విద్యాసంవత్సరానికి ముగ్గురు మిగిలారు. ఒక ఉపాధ్యాయిని విధులు నిర్వహిస్తున్నారు. పుట్టపర్తి మండలం పైపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లేక మూతబడింది. గతేడాది 20 మంది విద్యార్థులు బడికి వచ్చేవారు. నగర పంచాయతీలోని తారకరామగనర్ కాలనీ ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5 తరగతుల విలీనంతో ఐదు మంది మిగిలారు. ఒక టీచర్ బోధిస్తున్నారు. రాచువారిపల్లి, కమ్మవారిపల్లి, బుగ్గపల్లి, జగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలల్లో 6-12 లోపు మాత్రమే విద్యార్థులు ఉన్నారు.

# సెప్టెంబర్ 4న వల్మీడికి సీఎం కేసీఆర్ రాక!

## అదే రోజు రానున్న మంత్రులు హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్

- చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి విగ్రహాల పున: ప్రతిష్టాపన
- సెప్టెంబర్ 1 నుండి 4వ తేదీ వరకు 4 రోజులపాటు ఘనంగా ఉత్సవాలు విస్తృతంగా ప్రచారం... అందరికీ ఆహ్వానం
- సకుటుంబ సపరివార సమేతంగా తరలి రావాలని ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి పిలుపు
- దేవాలయ ప్రాంగణంలో ఓ బ్యాగు, పసుపు, కుంకుమ, గాజులు, పులిహోర, లడ్డు ప్రసాదాల పంపిణీ



**వల్మీడి (పాలకుర్తి) ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

ఆది కావ్యం రామాయణ సృష్టి కర్త వాల్మీకి మహర్షి పుట్టిన ఊరుగా ప్రతీతి చెందిన వాల్మీకి పురం కాల క్రమంలో జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మీడి గ్రామంలో ఆయన నివసించిన మునుల గుట్ట పక్కనే గల రాముడు నడయాడిన గుట్ట మీద శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహాల పున: ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా, అంగరంగ వైభవంగా జరుగనుంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి విగ్రహాల పున: ప్రతిష్టాపన జరగనుండగా, అత్యద్భుతంగా తీర్చిదిద్దిన, కొత్తగా నిర్మించిన దేవాలయాన్ని సీఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. అదే రోజు మంత్రులు హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు రానున్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 4 వ తేదీ వరకు 4 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలపై ప్రత్యేకంగా రూపొందించిన 6 ప్రచార రథాలతో ఆడియో, వీడియోలతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, అందరికీ ఆహ్వానం పలకనున్నారు. దేవాలయ ప్రాంగణంలో ఓ బ్యాగు, పసుపు, కుంకుమ, గాజులు, పులిహోర, లడ్డు ప్రసాదాల పంపిణీ చేయనున్నారు. సకుటుంబ సపరివార సమేతంగా తరలి రావాలని ప్రజలకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం నాడు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వల్మీడి దేవాలయ ప్రాంగణంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ%ా%. రామాయణం ఆది కావ్యం. రామాయణాన్ని సంస్కృతంలో రచించిన వాల్మీకి ఆదికవి. సాహిత్య చరిత్ర ప్రకారం రామాయణ కావ్యం వేద కాలం తర్వాతది. అంటే, సుమారు 150వ సంవత్సరంలో లో దేవనాగరి భాష అనబడే సంస్కృతంలో రచించబడింది. రామాయణం కావ్యంలోని కథ త్రేతాయుగం కాలంలో జరిగినట్లు వాల్మీకి పేర్కొన్నాడు. భారతదేశం లోని అన్ని భాషలేగాక, ప్రపంచం నలుమూలలా రామాయణం పూజనీయం, ఆచరణనీయం. ఇంతగొప్ప కావ్యాన్ని రాసింది వాల్మీకి మహర్షి. ఆ వాల్మీకి మహర్షి మన వల్మీడికి చెందిన వాడని మన పూర్వీకులు, చరిత్ర చెబుతోంది. ఆయన పేరునే ఈ గ్రామానికి వాల్మీకి పురంగా పేరు వచ్చింది. కాలక్రమేణా ఆ వాల్మీకి పురం కాస్తా... వాల్మీడి.. వల్మీడిగా మారింది. ఈ గ్రామంలో ఇప్పుడు మనం ఉన్న గుట్ట రాముడి గుట్ట. ఈ పక్కనే ఉన్న గుట్ట మునుల గుట్ట. ఈ మునుల గుట్ట మీదే వాల్మీకి ఘోర తపస్సు చేశాడట. దీంతో ఆయన చుట్టూతా పెద్ద వాల్మీకం అంటే... పుట్ట ఏర్పడిందట! 24వేల శ్లోకాలలో శతకోటి అక్షరాలున్నాయి. ఆ విధంగా రామాయణం మహా కావ్యం అయింది. ఆ వాల్మీకి మన వాడు, ఇక్కడి వాడు కావడం మనందరికీ గర్వకారణం. మనందరికి పుణ్యం. పూర్వ జన్మ సుకృతం. అని మంత్రి వివరించారు. ఇక్కడ ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. వల్మీడీలో తలంబ్రాలు పడిన తర్వాతనే భద్రాచలంలో తలంబ్రాలు పడతాయని ప్రతీతి. ఇంత గొప్ప దేవాలయాన్ని పునరుద్ధరించి పూర్వవైభవం తేవాలని సంకల్పించాను. సీఎం కేసీఆర్ గారు అండగా నిలిచారు. అడిగిన వెంటనే నిధులు ఇచ్చి ప్రోత్సహించారు. ఐదు కోట్ల రూపాయలతో వల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభమైందని, ఆ తర్వాత నిధులు పెంచుకుంటూ అభివృద్ధి చేస్తూ పోతున్నామని మంత్రి తెలిపారు. 30 వేల మందికి ఏర్పాట్లు: నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు 30 వేల మందికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మీరు షామ్యానాలు టెంట్లు కుర్చీలు ఇతర వసతులతో కూడిన ఏర్పాట్లను చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లపై కమిటీలు: వల్విడి శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా చేయనున్న ఏర్పాట్లకు సంబంధించిన వివిధ కమిటీల రూపకల్పన వాటి పని తీరును మంత్రి అధికారులకు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో మాట రాకుండా భక్తులకు సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికి ప్రచారరథం: దేవాలయ పున ప్రారంభం సందర్భంగా తరలివచ్చే భక్తుల కోసం పాలకుర్తి నియోజకవర్గం లోని 6 మండలాలకు ఆరు ప్రచారను ప్రత్యేకంగా రూపొందించారు. అందులో ఆడియో వీడియో సదుపాయాలు కల్పించారు. మండలానికి ఒకటి చొప్పున పాలకుర్తి దేవరుప్పుల కొడకండ్ల పెద్ద వంగర తొర్రూరు రాయపర్తి మండలాలలో ఆయా వాహనాలు విస్తృతంగా తిప్పుతూ ప్రజలకు ఈ కార్యక్రమానికి సంబంధించి న వివరాలను, అహ్వానాలను అందచేయాలని మంత్రి సూచించారు. మండలాల వారీగా సమన్వయ కమిటీలు: ఈ కార్యక్రమం విజయవంతం కోసం ప్రతి మండలానికి ఒక ప్రత్యేక కమిటీని వేసి ఆ కమిటీ ద్వారా ఆయా కార్యక్రమాల సమన్వయం చేయాలని అధికారులకు సూచించారు. ఆ నాలుగు రోజుల పాటు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు: సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 4వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల కోసం ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా నడిపించాలని మంత్రి ఆర్టీసీ అధికారులకు చెప్పారు. పాలకుర్తి చుట్టుముంటున్న తొర్రూరు హనుమకొండ వరంగల్ జనగామ డిపోల నుండి బస్సులు ప్రత్యేకంగా వేయాలని మంత్రి ఎర్రబెల్లి ఆదేశించారు. బస్సులు నడిచే సమయాలను ముం మంత్రి అధికారులను ఆదేశించారు.దే ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. సకుటుంబ సపరివార సమేతంగా తరలి రావాలి: పాలకుర్తి నియోజకవర్గం వరంగల్ ఉమ్మడి జిల్లా ఇతర ప్రాంతాల వారు అందరూ సకుటుంబ సపరివార సమేతంగా ఈ ఉత్సవాలకు హాజరుకావాలని మంత్రి దయాకర్ రావు పిలుపునిచ్చారు. పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి: ఆర్టీసీ పోలీసు ఇతర అధికారులు గుట్ట సమీపంలో కింది భాగంలో పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ముందుగానే తగు స్థలాన్ని పరిశీలించి అందుకు తగిన విధంగా ఏర్పాటు చేసి వాహన సంబంధమైన సమస్యలేవీ రాకుండా రద్దీకి ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి ఎర్రబెల్లి ఆదేశించారు. ఇంటింటికి స్వామివారి పసుపు, కుంకుమ ప్రసాదాల పంపిణీ: పాలకుర్తి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి స్వామి వారి పసుపు కుంకుమలు తీర్థప్రసాధారణ అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని దేవాదాయశాఖ అధికారులను మంత్రి ఎర్రబెల్లి ఆదేశించారు. అవసరమైతే ఎందుకు దాతలను కూడా ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. అలాగే దేవాలయ ప్రాంగణంలో ఓ బ్యాగు, గాజులు, పులిహోర, లడ్డు, తీర్థ, ప్రసాదాల పంపిణీ కి ఏర్పాట్లు చేయాలని మంత్రి వివరించారు. ఆ నాలుగు రోజులు సంస్కృతిక కార్యక్రమాలు: దేవాలయ ప్రాంగణంలో జరిగే నాలుగు రోజుల ఉత్సవాలలో ప్రతిరోజు సాయంత్రం ఒక రెండు, మూడు గంటల పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఎర్రబెల్లి చెప్పారు. సినీ నేపద్య గాయని గాయకులు సంప్రదాయ నృత్య కళాకారులు పేరని కళాకారులు శివతాండవం భారత నాట్యం జానపద నృత్యాలు గేయాలు కోలాటాలు వంటి పలు తెలంగాణ కళా ప్రక్రియలో అవినీ దేశం ఉన్న వారిని ప్రత్యేకంగా పిలిపించి సాంస్కృతిక విభావరి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ట్రస్టు చైర్పర్సన్ ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ, ఈ విగ్రహ పున: ప్రతిష్ఠాపన పవిత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ రావాలని ఆహ్వానించారు. కనీ వినీ ఎరగని రీతిలో ఈ ఉత్సవాలు జరగాలని అందుకు ప్రతి ఒక్కరు తోడ్పాటు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి సీతారాం, ఎసిపి సురేష్ కుమార్, విద్యుత్, మంచినీటి సరఫరా, పోలీసు, పంచాయతీరాజ్, దేవాదాయ, డిఆర్డిఓ వంటి వివిధ శాఖల అధికారులు మహిళలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వాళ్లందరికీ మంత్రి స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. క్యాంప్ కార్యాలయంలో అధికారులతో మంత్రి మరో సమీక్ష అనంతరం మంత్రి పాలకుర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో జనగాం జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ఇతర అధికారులు అందరితో కలిసి మరో సమీక్ష సమావేశాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంత్రి వారికి దిశ నిర్దేశం చేశారు అత్యంత వేగంగా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలాగే మరి కొద్ది రోజుల్లోనే బరువు సమీక్ష సమావేశం నిర్వహించి ప్రగతి నివేదికను పరిశీలిస్తామని ఏర్పాట్ల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని

## రోటరీ, వాసవి వనిత క్లబ్ సేవలు అభినందనీయం



రోటరీ క్లబ్ అఫ్ అంకురా వరంగల్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ ఎండీ. రఫీ, సెక్రటరీ మోహనరావు, ట్రెజరర్ శ్రీనివాస్, చార్టర్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాసులు, శ్రీలత, తోట వైద్యనాథ్, కోటేశ్వరరావు 5 గ్రీన్ బోర్డులను జనగామ ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బహుమతిగా అందించారు. శరత్ లెజర్ ఐ హాస్పిటల్ డాక్టర్ శరత్ (పాస్ట్ గవర్నర్) వరంగల్ 5 బోర్డులను అందించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేసి విద్యార్థులకు అంకితం చేశారు. వనిత క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షులు డాక్టర్ వరూధిని, సెక్రటరీ అనూజా, ట్రెజరర్ నాగమణి,ఎక్సటేషన్ చైర్మన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ నుండి కందికొండ రత్నకు కుట్టు మిషన్ బహుకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆఫ్జల్ అధ్యక్షతన జరిగిన సమావేశం కృతజ్ఞతలు తెలిపి, అధ్యాపకుల చేత అభినందనలు తెలిపి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సేవకులు కళాశాల ప్రాంగణంలో మహాత్మా గాంధీ, సరస్వతి విగ్రహాలు, కళాశాల టాపర్స్ కి 3వేల రూపాయలు, ఇంగ్లీష్ టాపర్స్ కి వేయి రూపాయలు,90 శాతం మార్కులు పొందిన వారికీ చేతి వాఛీలు, రోటరీ క్లబ్ వారు 25 మంది విద్యార్థినిలకు సైకిల్స్, మహాత్మాగాంధీ విగ్రహం గద్దె నిర్మాణం కొరకు 5116 రూపాయలు, కళాశాల సి డి సి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు కళాశాలకు డోమెస్టిక్ వాటర్ ప్లాంట్ ఇవ్వడానికి, విద్యార్థులు ఆడుకోవడానికి కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్ ను డాక్టర్ ప్రమోద్ కుమార్ ఇచ్చేందుకు నర్సింగ్ విద్యార్థినీలకు కావాల్సిన వైట్ డ్రెస్, మెటీరియల్ ను వైద్యనాథ్ అందించుటకు సుముఖత వ్యక్తం చేయడంతో కళాశాల ప్రిన్సిపాల్ ఆఫ్జల్,అధ్యాపకుల బృందం విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారి రూషిక నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు పుల్లూరి శ్రీధర్, వోడపల్లి సురేందర్, యాడ మురళీధర్, కళాశాల సీనియర్ లెక్చరర్ వేముల శేఖర్, లైబ్రరీయన్ రంగన్న, కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, జాతీయ సేవా పథకం పోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలను విస్మరించిన బీఆర్ఎస్ వైఎస్సార్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ

**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**



బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బిసిలకు అన్యాయం జరిగిందని, బీసీలను విస్మరించిందని వైఎస్సార్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ అన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో జనాభాలో 60 శాతం ఉన్న బిసిలకు లెక్కప్రకారంగా అధిక ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలన్నారు. కానీ కొన్నిచోట్ల బిసిలకు సీట్లు కేటాయించి అన్యాయం చేశారన్నారు. జగిత్యాల జిల్లాలో ఉన్న మూడు నియోజకవర్గాల్లో ధర్మపురి ఎస్సి రిజర్వేషన్ల లో పోగా మిగిలిన రెండు అసెంబ్లీ స్థానాల్లో వెలమ సామాజిక వర్గానికి కేటాయించడం అన్యాయమన్నారు. బిసిలకు జరుగుతున్న అన్యాయంపై బిసి లందరు సంఘటితమై అన్యాయాన్ని ఎదిరించాలని చెదల సత్యనారాయణ కోరారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలది : బి.జి. పాటిల్



**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల్ రురల్ మరియు అర్బన్ మండల శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశాలో కర్ణాటక ఎమ్మెల్సీ బి.జి.పాటిల్ బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ.శ్రావణి. ఈ సందర్భంగా కర్ణాటక ఎమ్మెల్సీ బి. జి. పాటిల్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్థానిక స్థితిగతులను తెలుసుకోవడానికి బిజెపి కేంద్ర నాయకత్వం నియమించింది అన్నారు రానున్న ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలన్నారు. బూత్ స్థాయి నుండి మొదలై రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేశాల ప్రతి కార్యకర్త కృషి చేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి అని దిశ నిర్దేశించడం జరిగింది. అవినీతి కుటుంబ పాలన రాజకీయాలకు చరమగీతం పాడవలసిన సమయం దగ్గర్లోనే ఉందని అన్నారు. జాతీయ వాద సిద్ధాంతాలతో దేశ అభివృద్ధి ధ్యేయంగా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా భారతీయ జనతా పార్టీ పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్,రురల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, బీజేపీ నాయకులు పన్నల తిరుపతి రెడ్డి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీర్పూర్ మండల ఇంచార్జ్ పడాల తిరుపతి, అర్బన్ మండల ఇన్చార్జ్ జున్ను రాజేందర్,జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టినేని రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు పుట్టవత్తిని భరత్, గోస్కుల గంగాధర్ యువ మోర్చా అధ్యక్షులు పూదరి శ్రీనివాస్, దళిత మోర్చా అధ్యక్షులు తరాల మహేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కర్నే నర్సింహారెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అబ్బురం మల్లేశం గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రామేశ్వరి, మరియు మండల ఉపాధ్యక్షులు, మండల కార్యదర్శిలు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో 'ముచ్చటగా మూడోసారి' ఎగిరేది గులాబీ జెండానే

### - ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్



**భీమదేవరపల్లి ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు మొదటి లిస్టులో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సతీష్ బాబు పేరు ప్రకటించినందుకు సీఎం కేసీఆర్ కు ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ నేతృత్వంలో మండల బిఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను సతీష్ బాబును కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎజెండాగా రానున్న ఎన్నికలలో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సతీష్ కుమార్ ను ఎక్కువ మెజార్టీతో గెలిపిస్తామని నాయకులు అన్నారు. ఇంతకుముందు రెండుసార్లు ఎమ్మెల్యేగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో నడిపిస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకొని వారి వెన్నంటి ఉన్నారు. ఈసారి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ భారీ మెజారిటీ ఇస్తారని ధీమాతో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వంగ రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు మారుపాటి మహేందర్ రెడ్డి, కొత్త కొండ వీరభద్రస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఏనుగు సత్యవతి, కొత్తకొండ ఎంపీటీసీ వై రాజమణి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోక్కర కొండ రాజుతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆదిత్యా బిర్లా ఆద్వర్యంలో చిత్రలేఖన పోటీలుప్రతిభ చాటిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ స్టూడెంట్స్




**సనత్ నగర్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు)**

సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ లోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు 77 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిత్య బిర్లా క్యాపిటల్ సంస్థ చిత్రలేఖన పోటీలను నిర్వహించింది. స్వాతంత్రం%--%నా పాత్ర అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో స్కూల్ కు చెందిన 200 మంది స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆదిత్యా బిర్లా కంపెనీ ట్రోఫీ, సర్టిఫికెట్లను అందచేశారు. పోటీల్లో ఫస్ట్ ప్రైజ్ 9వ తరగతి కి చెందిన నోమేశ్వరన్, సెకండ్ ప్రైజ్ సాక్షి (7వ క్లాస్), థర్డ్ ప్రైజ్ శివాజీ (8వ క్లాస్), స్పెషల్ ప్రైజ్ దామోదర్ ( 6వ క్లాస్) లకు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ఆదిత్యా బిర్లా సంస్థ సిబ్బంది, ఉపాద్యాయ బృందం, స్టూడెంట్స్ పేరెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సేవకుల్ని పట్టించుకోకపోవడం బాధాకరం

## రాష్ట్ర ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధురిమ

## జగిత్యాలలో బతుకమ్మ ఆడుతూ : ఏఎన్ఎం ల నిరసన



జగిత్యాల ఆగస్టు 22 (ప్రజామంటలు)

ప్రజల సుభిక్షం కోసం తల్లి, బిడ్డల ఆరోగ్యంతో పాటు అన్ని రకాల వ్యాధుల నిర్మూలనకు పనిచేస్తున్న తెలంగాణ అడబిడ్డలమైన కాంట్రాక్ట్ ఏఎన్ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడం బాధాకరమని ఏఐటియూసి అనుబంధ తెలంగాణ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ అన్నారు. బతుకమ్మ ఆడుతుంటే ప్రజలు కూడా మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా మధురిమ, పలువురు ఏఎన్ఏం లు మాట్లాడుతూ.... ఇతర శాఖల్లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడమే కాకుండా మా శాఖలో ని మేల్ కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను కొన్ని నెలల క్రితం రెగ్యులరైజు చేసిన ప్రభుత్వం మేము ఎం పావం చేశామని విమర్శినన్తా, వేము మహిళలం అయిన%శీ%దుకేనా మాకి గోస అంటూ మండిపడ్డారు. బాలింతలు, పుట్టిన బిడ్డ, గర్భిణిలు, వృద్ధులు, అన్ని వర్గాల ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ బిపి, షుగర్, వ్యాక్సిన్ తదితర ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రజా గొంతుకగా ఉంటున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేయకపోవడం దారుణమన్నారు. కరోనా సమయంలో ప్రాణాలు లెక్కచేయకుండా వ్యాధి నిర్మూలనకు పాటుపడ్డ వారి పట్ల ప్రభుత్వం కనికరం చూపకపోవడం సమంజసం కాదని మధురిమ పేర్కొన్నారు. జులై నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి, ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి మా న్యాయమైన ఒకే ఒక్క డిమాండు సర్వీసును క్రమబద్ధీకరించాలని మధురిమ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ. పద్మ, శిరీష, నీరజ, పి. శిరీష, జమున, స్వరూప, చిలుకమ్మ, సునీత, సౌజన్య, మేరీ, ఎలిజబెత్ రాణి, ఊర్మిల, జ్యోతి, ప్రమీల, షాహిన్, రాజేశ్వరి, గణిత, సరిత, మాలతి, కల్యాణి, రాజమని, ప్రశాంతి, మహేశ్వరి,రమా, సుజాత, కోమల, రాజశ్రీ, ఏఐటీయూసి నాయకులు ముఖరం, సురేష్, శాంత, ఎన్నం రాధ, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం సెలూన్ లకు కరెంట్ కట్ చేయకుండా ఇచ్చిన ఉత్తర్వులు బేఖాతరు



జనగామ ఆగస్టు 22 (ప్రజామంటలు)

సెలూన్ లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత 250 యూనిట్ల విద్యుత్ సరఫరాలో భాగంగా గ్రామాల్లో మండల కేంద్రంలో విద్యుత్ అధికారులు బిల్లుకట్టాలని ఒత్తిడి తెస్తు కట్టని సెలూన్ షాపుల వారి కనెక్షన్ కట్ చేయడాన్ని జనగామ జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం తీవ్రంగా ఖండించింది. మంగళవారం జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం సెలూన్ లకు కరెంట్ కట్ చేయకుండా ఇచ్చిన ఉత్తర్వులను కూడా లెక్కచేయకుండా సెలూన్ యంజమానులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని సంఘనాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఎవరిని ఇబ్బందులు కలుగకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, దీనితో పాటు చేతి కుల వృత్తులకు ఇచ్చే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అర్హులైన వారికి త్వరితగతిన అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిల్లెల్లగణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్, కోశాధికారి అరిగెల శ్రీరాం, జిల్లా నాయకులు వేణు, బిక్షపతి, క్రిష్ణ, వెంకటస్వామి, రాజు వీరాస్వామి, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

### వీరభద్రస్వామి నక్షత్ర దీక్ష స్వాములకు అన్నదానం





భీమదేవరపల్లి ఆగస్టు 22 (ప్రజామంటలు)

కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ ఆవరణలో నక్షత్ర దీక్ష ధరించిన స్వాములకు మాజీ ఈవో నిమ్మ సుదర్శన్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శ్రావణమాసంలో 27 రోజులు వీరన్నమాల నక్షత్రదీక్ష గత 19 సం.ల నుండి మాజీ ఈఓగా పనిచేసిన నిమ్మ సుదర్శన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన నిడిగొండ సత్యనారాయణ, మొగిలిపాలెం రాంబాబు గురుస్వామి, జంపాల రాజేందర్ ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక భావనతో వీరన్న మాలను నలుగురు భక్తులతో మమేకమై వీరన్న నక్షత్ర దీక్ష మొదలుపెట్టారు. మాల మొదలు పెట్టి ఇప్పటికీ 19 సం.లు అయినట్లు పేర్కొన్నారు. శ్రీ వీరభద్ర స్వామి నక్షత్ర దీక్ష భక్తులకు ప్రతిరోజు భక్తుల సహాయ సహకారాలతో, ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమార్ స్వామి, ఎంపీటీసీ రాజమణి శ్రీనివాస్, గ్రామ పుర ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### నిషేధిత ప్లాస్టిక్ అమ్మకం దారులపై కొరడా ఝులిపించిన మున్సిపల్ అధికారులు




జగిత్యాల ఆగస్టు 22 (ప్రజామంటలు)

మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం సానిటరీ ఇన్స్పెక్టర్ బృందం పట్టణములో తనిఖీలు చేపట్టి ట్రేడ్ లైసెన్స్ పొందని, నిషేధిత ప్లాస్టిక్ వాడుచున్న, అమ్ముతున్న మరియు రహదారులపై చెత్త వేస్తున్న వ్యాపారులకు జరిమానా విధించారు. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణములో వ్యాపారము నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ విధిగా పొందాలని, నిషేధిత ప్లాస్టిక్ వడవద్దని మరియు రహదారుల వెంబడి చెత్త వేయవద్దని పట్టణ అభివృద్ధి కి సహకరించాలని తెలిపారు. ఈ తనిఖీల యందు శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది అశోక్, శ్రీకాంత్, చందు, జవాన్లు శంకర్, విష్ణు ఉన్నారు

### స్టాఫ్ నర్సులను వెంటనే బదిలీ చేయాలి



జగిత్యాల ఆగస్టు 22 (ప్రజామంటలు)

జిల్లా ఆసుపత్రికి 317 జీవో ప్రకారం వచ్చిన స్టాఫ్ నర్స్ లను వెంటనే బదిలీ చేయాలని, హైకోర్టు ఆదేశాలు రీ ఆలోకేషన్ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బదిలీ చేయాలి కానీ ఇంతవరకు బదిలీ చేయలేదని జగిత్యాల జిల్లా టిఎన్జిఓస్ అధ్యక్షులు భోగ శశిధర్ కి స్టాప్ నర్సులు వినతి పత్రాన్ని సమర్పించారు. 317 జీవో ప్రకారం బదిలీపై వచ్చిన తమకు అన్యాయం జరిగిందని వెంటనే ప్రభుత్వం బదిలీ చేసేలా చూడాలని వారు కోరారు. 317 జీవో ప్రకారం వచ్చిన తమను హైకోర్టు ద్వారా బదిలీ చేయాలని ఆర్డర్స్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల చాలా నష్ట పోతున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా స్టాఫ్ నర్స్ 317 జీవో ప్రకారం వచ్చిన వారందరూ హైకోర్టును ఆశ్రయించడంతో మూడు నెలల క్రితమే బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేసిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. హైకోర్టు ఆర్డర్ జీవోతోపాటు టిఎన్జీవో అధ్యక్షులకు దరఖాస్తు అందించారు. ఈ సందర్భంగా జగిత్యాల టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మాట్లాడుతూ తమకు ఇచ్చిన దరఖాస్తును రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు పంపిణీ చేస్తామని తెలిపారు. హైకోర్టు ఆదేశాలు బదిలీ కొరకు ఇచ్చిందని ప్రభుత్వం వెంటనే దీన్ని అమలు చేసే విధంగా అధికారులకు దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.

### గన్ పౌడర్ స్వాధీనంనలుగురు పై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు



తరిగొప్పుల ఆగస్టు 22 (ప్రజామంటలు)

తరిగొప్పుల సీఐ నాగబాబు ఆద్వర్యంలో మంగళవారం నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్టు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మండలంలోని అంకుషాపూర్ మాన్సింగ్ తండా శివారులో వాహనాల తనిఖీ చేపడుతుండగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పురుకు చెందిన వల్లెపు నాగరాజు, వల్లపు సమ్మయ్య, జనగామ జిల్లా చిల్పూరు మండలం లింగంపల్లి గ్రామ నికి చెందిన సూర సారయ్య , లింగంపల్లి శివారు కొమ్ముగుంటకు చెందిన బొమ్మరాజులు ప్యాసింజర్ ఆటోలో క్వారీలలో ఉపయోగించే కిలోల గన్ పౌడర్ భువనగిరి జిల్లా నుండి మండలానికి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద 480 కిలోల గన్పౌడర్ పట్టుబడినట్లు తెలిపారు. దీంతో సదరువక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది. ఒక ద్విచక్ర వాహనం మహేంద్ర మాక్సిమో వాహనాలు చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో ఎస్సై దూదిమెట్ల నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్



భీమదేవరపల్లి ఆగస్టు 22 (ప్రజామంటలు)

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోతి సమ్మయ్య కుటుంబాన్ని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. మంగళవారం మండలంలోని కొత్తకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కోతి రవి అన్నయ్య సమ్మయ్య ఇటీవల మృతి ఉండడంతో బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవీందర్, కొత్తకొండ దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, ఎంపీటీసీ యటపోలు రాజమణి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు కొక్కరకొండ రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



మహాదేవపూర్ ఆగస్టు 22 (ప్రజామంటలు)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామంలోని ఆరె కటిక కులానికి చెందిన ఆన్కారి రాజన్న అనారోగ్యంతో చనిపోవడంతో ఎవరు లేని అనాథగా ఉన్న రాధాబాయికి ప్రొ. జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి 2000 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటుగా 25 కిలోల రైస్ బ్యాగ్ నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరాతి పోషన్న, వెన్నంపల్లి మహేష్, ఆన్కారి అశోక్, చింతకింది రాజు తదితరులు ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో ముదిరాజ్‌లకు స్థానం లేదా

#### - 55 లక్షల జనాభా కలిగిన కమ్యూనిటీపై ఇంత నిర్లక్ష్యమా



సనత్ నగర్ ఆగస్టు 22 (ప్రజామంటలు)

రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ కమ్యూనిటీ వారికి ఒక్క అసెంబ్లీ సీటును కేటాయించని బీఆర్ఎస్ పార్టీపై ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 55 లక్షల జనాభా కలిగిన ఒక కమ్యూనిటీ నుంచి ఒక్క టిక్కెట్ ఇవ్వకపోవడం దారుణమని ఆలిండియా ముదిరాజ్ కోలీ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్ రాజులు విస్మయం వ్యక్తం చేశారు. అంతా ఊహించినట్లుగా నీలం మధు ముదిరాజ్ కు పటాన్ చెరు టిక్కెట్ ఇవ్వాల్సి ఉండేదన్నారు. గతంలో ఒకసారి ముదిరాజ్ లతో పెట్టుకుంటే మూడు అసెంబ్లీ సీట్లు గల్లంతయిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇన్నాళ్ళు ముదిరాజ్ ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించని కేసీఆర్ సర్కార్ ఇప్పుడు కనీసం ఒక్క ఎమ్మెల్యే టిక్కెట్ కూడా ఇవ్వనందున వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని ఏ ఒక్క ముదిరాజ్ కూడ బీఆర్ఎస్ కు ఓటు వేయవద్దని, ఓటుతోనే కేసీఆర్ కు ముదిరాజ్ ల తడాఖా చూపెట్టాలని వారు పిలుపునిచ్చారు.

### మంత్రి తలసాని ఇంటి వద్ద బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



సనత్నగర్ ఆగస్టు 22 (ప్రజామంటలు)

సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ టిక్కెట్ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కు తిరిగి కేటాయించడంతో పార్టీ శ్రేణుల సంబరాలు మిన్నంటాయి. వెస్ట్ మారేడ్ పల్లి లోని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ నివాసం వద్ద మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. డీజే పాటలు పెట్టి డ్యాన్సులు చేశారు. జై శీనన్న..జైజై శ్రీనన్న .. అంటూ నినాదించారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి, రాష్ట్రంలోనే ఓ రోల్ మోడల్ సెగ్మెంట్ గా తీర్చిదిద్దిన మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ గెలుపు నల్లేరుపై నడకనే అని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. అటు అభివృద్ధి పనుల్లో, ఇటు ప్రజా సంక్షేమ పథకాల అమలులో నిరంతరం శ్రమిస్తూ, ప్రజల మద్యే ఉండే శీనన్న ఈసారి గతంలో కన్నా అధిక ఓట్లతో బంపర్ మెజార్టీతో గెలుస్తాడని బన్సీలాల్ పేట డివిజన్ ఐడీహెచ్ కాలనీ కి చెందిన సీనియర్ బీ.ఆర్.ఎస్ నాయకురాలు, శ్రీ తుల్జా భవాని ఆలయ ఫౌండర్ ప్రెసిడెంట్ షెట్ల అంబికా ముదిరాజ్, జనరల్ సెక్రటరీ షెట్ల రజనీష్ లు పేర్కొన్నారు.

### యాదవ సంఘం నూతన అధ్యక్షుడుగా ఉప్పరి గణేష్



చిల్పూర్ ఆగస్టు 22 (ప్రజామంటలు)

మండలంలోని కొండాపూర్ గ్రామంలో యాదవ సంఘం కొత్త కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి యాద సంఘం మాజీ అధ్యక్షుడు లోడెం రవీందర్ ఆద్వర్యంలో నూతన అధ్యక్షుడు ఉప్పరి గణేష్ ను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు కొండ రాజయ్య, డైరెక్టర్లు గాలి సమ్మయ్య, గుండెబొయిన రాజు సంఘం సభ్యులు గుండెబొయిన రాజు, బుట్టి రాజు, భూస రాజు, కిషన్, అశోక్, గాలి రాజు, గుండెబొయిన రాజయ్య, గాలి కనకయ్య, గాలి ప్రవీణ్, బొట్టి రాజు, వెంకన్నరమేష్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శకాలొచ్చాయి... బ్యాగులు రాలేదు..!



అనంతపురం ప్రతినిధి:వర్షాలు బాగా రావడంతో రబీలో పప్పుశనగ పంట కొంత ఆశాజనకంగానే వచ్చింది. ఎకరానికి ఏడు క్వింటాళ్ల వ రకు దిగుబడి వచ్చింది. అయితే వచ్చిన పంటను అమ్ముకోవడానికి వెళితే మద్దతు ధర లభించ లేదు. క్వింటా పప్పుశనగకు రూ.5330గా కనీస మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది. అయితే రూ.4500 వరకే మార్కెట్‌లో ధర లభిస్తోంది. దీంతో ప్రభుత్వం కొనుగోలు చేయా లని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం కూడా కొనుగోలు చేస్తున్నట్టు చెబుతోందిగాని ఆచరణలో అవసరమైన ఏర్పాట్లు ఇంకా పూర్తవలేదు. రైతు భరోసా కేంద్రాల్లో నమోదు వరకే పరిమితమ వుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఏడాది 1.60 లక్షల ఎకరాల్లో పప్పుశనగ పంట సాగైంది. పంట చేతికొచ్చి రైతులు అమ్మకా నికి సిద్ధంగానున్నారు. పప్పుశనగ కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీచేసింది. ఈ మేరకు అనంతపురం జిల్లాలో 19 వేల క్వింటాళ్లు, సత్యసాయి జిల్లాలో 200 క్వింటాళ్లు సేకరించాలని నిర్ణయించింది. అయితే సేకరణకు ప్రధాన అవరోధం గోనె సంచుల్లేక పోవడం. మార్గదర్శకాల్లో పేర్కొన్న ప్రకారంలో గతంలో లాగా కాకుండా క్యూఆర్ కోడ్ కలిగిన సంచుల్లోనే సేకరించాలని నిర్ధేశించింది. ఇవి అందుబాటులో ముందుస్తుగా తేలేదు. మార్గదర్శకాల అనంతరం ఆర్డర్ ఇచ్చారు. లక్ష గన్ని బ్యాగులకు ఆర్డర్ పెట్టినట్టు మార్క్ఫెడ్ అధికారులు చెబుతున్నారు. ఇవి ఎప్పటికి జిల్లాకు చేరుతాయన్నది చూడాల్సి ఉంది. అవి రాకుండా సేకరణ సాధ్యమయ్యే అవకాశం లేనట్టు కనిపిస్తోం ది. అంతేకాకుండా రవాణాకు సంబంధించి కూడా ధర ఇంకా నిర్ణయం జరగనట్టు సమాచారం. సేకరణ చేసిన దగ్గరి నుంచి గోడౌన్‌కు చేర్చే వరకు అయ్యే రవాణా ఖర్చుకు సంబంధించి ధరను ప్రభుత్వం ఇంకా నిర్ధారించనట్టు తెలుస్తోంది. ఈ రెండు ప్రధాన కారణాలతో సేకరణ కేవలం ప్రకటనకే పరిమితమైంది.

# ఆసరా జాబితా నుంచి మృతుల పేర్ల తొలగింపు!

ధన్వాడ : జిల్లాలో మృతి చెందిన ఆసరా పింఛను లబ్ధిదారుల పేర్లను జాబితా నుంచి తొలగించడానికి అధికారులు శ్రీకారం చుట్టారు. ఇటీవల ఊట్కూర్ మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో పలువురు మృతుల పేరున వస్తున్న ఆసరా పింఛన్లు రూ.లక్షల్లో స్వాహా చేసిన వైనం వెలుగులోకి రావడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమయింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లోనూ లబ్ధిదారుల జాబితా పరిశీలిస్తూ.. అనర్హుల పేర్లు తొలగించడానికి కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో ఆసరా పింఛను జాబితాలో 73,938 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరు కాకుండా ఇటీవల ప్రభుత్వం మరో 12 వేల పైచిలుకు మందికి పింఛన్లను మంజూరు చేసింది. అన్నీ కలిపితే 85 వేలకు పైగా లబ్ధిదారులు జాబితాలో ఉన్నారు. వీరిలో వయోభారం, అనారోగం, ప్రమాదాలకు గురై పలువురు చనిపోయినా జాబితా నుంచి పేర్లు తొలగించలేదు. గ్రామాల్లో పింఛను లబ్ధిదారులు ఎవరైనా చనిపోతే పంచాయతీ కార్యదర్శి ఏనెలకు ఆ నెల అలాంటి వారి పేర్లను ఆసరా పింఛను జాబితా నుంచి తొలగించాలి. కొన్ని గ్రామాల్లో తొలగించడం లేదు. పంచాయతీ కార్యదర్శి, తపాలా సిబ్బంది కుమ్మక్కై మృతి చెందిన వారి పేరున వస్తున్న పింఛను డబ్బులు స్వాహా చేస్తున్నారు. ఇటీవల ఊట్కూర్ మండలంలోని ఒక్క చిన్నపొర్ల గ్రామంలోనే 47 మంది పేర ఏకంగా రూ.17 లక్షలు స్వాహా చేసినట్లు అధికారులు గుర్తించారు. వెలుగులోకి రానివి ఎన్ని గ్రామాలు ఉన్నాయో తెలియడం లేదు. జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా జంబ్లింగ్ పద్ధతిన అధికారులు



పింఛను లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్నారు. ఒక గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శికి మరో గ్రామంలో పరిశీలన బాధ్యతల్ని అప్పగించారు. చిన్న గ్రామాల్లో అయితే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఆధార్‌కార్డు, ఫొటో సేకరిస్తున్నారు. ఆ సమయంలో లేకుంటే ప్రత్యక్షంగా హాజరు కావాల్సిందిగా సూచిస్తున్నారు. లేకపోతే పేరు తొలగిస్తామని చెబుతున్నారు. మండల కేంద్రాల్లో అయితే పంచాయతీ కార్యాలయానికి వచ్చి వివరాలు సమర్పించాలని సూచిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు ధన్వాడ ఎంపీడీవో సద్గుణ తెలిపారు. మూడ్రోజుల్లో జాబితా పరిశీలన పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నాయని, మండల కేంద్రంలో ఎక్కువ మంది లబ్ధిదారులు ఉండటంతో ఇంకా కొంత మిగిలి ఉందని చెప్పారు.

# అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్న ఇసుక

వాంకిడి:వాంకిడి మండలంలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను ఇటీవల అధికారులు పట్టుకున్నారు. అనంతరం రూ.5 వేల చొప్పున జరిమానా విధించి వదిలేశారు. రాత్రివేళ అతివేగంగా ట్రాక్టర్లు నడపడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల బెజ్జూరు మండలంలో అర్ధరాత్రి ట్రాక్టరు ఢీకొని ఇద్దరు మరణించారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సహజ వనరులు కొకొల్లలుగా ఉన్న జిల్లాలో వాటి విధ్వంసం కూడా అదేస్థాయిలో జరుగుతోంది. ప్రధానంగా అధికారుల పర్యవేక్షణ లేక ఇసుక దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. వాగులు, వంకలు, నదుల నుంచి పగలు, రాత్రి తేడా లేకుండా జరుగుతున్న అక్రమ దందాను అడ్డుకునేవారు కరవయ్యారు. ఇసుకతో దళారులకు రూ.కోట్లు సంపాదిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండిపడటంతో పాటు సహజ వనరులు దెబ్బతింటున్నాయి. జిల్లాలోని రెబ్బెన, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మండలాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. వాంకిడి మండల కేంద్రంలోని చిక్లీ వాగు, లంజన్‌వీర, ఖనర్‌గాం వాగుల నుంచి ఇసుక పెద్దఎత్తున తరలుతోంది. ఖనర్‌గాం వాగు నుంచి నిత్యం 30 నుంచి 50 ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారంటే ఏ మేరకు రవాణా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇసుక వ్యాపారులు ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ.1800 నుంచి రూ.2 వేలకు విక్రయిస్తున్నారు. దూరం ఎక్కువయ్యే కొద్ది ధర పెరుగుతూ ఉంటుంది. ఆసిఫాబాద్ మండలం చిలాటిగూడ నుంచి సన్నటి ఇసుకకు భారీ డిమాండ్ ఉంటుంది. స్థానికంగానే రూ.2500 నుంచి రూ.3 వేల వరకు విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ల రాకపోకలతో వాంకిడి, ఖనర్‌గాం రోడ్డు అధ్వానంగా తయారైంది. అప్పుడప్పుడు తనిఖీలు చేస్తూ పట్టుబడిన



ట్రాక్టర్లకు నామమాత్రంగా జరిమానా విధిస్తున్నారు. అనంతరం షరా మామూలే అవుతోంది. వాగులు, ఒర్రెల నుంచి ఇసుకను తరలించాలంటే అనుమతులు తప్పనిసరి. గృహ నిర్మాణానికి కావాలంటే ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం అవుతుందో ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి ధ్రువీకరణ పత్రం పొందాలి. ఆ పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేసి అనుమతి పొందాల్సి ఉంటుంది. ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు స్థానికంగా ఉన్న వాగులు, వంకల నుంచి ఇసుక తవ్వకునేందుకు అనుమతులు ఇస్తారు. ఇసుక తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో పర్యవేక్షణ బాధ్యతను వీఆర్‌ఏలకు అప్పగించినా వారిలో చాలా మంది దళారులతో కుమ్మక్కు అవుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఒకేసారి అనుమతి తీసుకున్న వే బిల్లులపై రోజుల తరబడి ఇసుక తవ్వకుపోతున్నా అడిగేవారు కరవయ్యారు. చాలాచోట్ల ప్రజాప్రతినిధులే ఈ దందాలో భాగస్వాములు అవుతుండటంతో రెవెన్యూ, పోలీసు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

# పచ్చదనం పట్టదాయె..!




వనపర్తి :'తెలంగాణకు హరితహారం' కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటే కార్యక్రమం పర్యవేక్షణ లోపం కారణంగా నీరుగారుతోంది. ఉన్నతాధికారులు మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించడంతో కిందిస్థాయి అధికారులు, సిబ్బంది ఇచ్చిన లక్ష్యాన్ని సాధించామని చెప్పేందుకు కొన్ని మొక్కలను నాటి, మమ అనిపించారు. నిరుడు వనపర్తి పురపాలికలో హరితహారం కార్యక్రమంలో మొక్కలను నాటాలని అనుకున్నా, హరితనిధి విషయమై కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేయలేదు. కౌన్సిల్ తీర్మానం లేకపోవడంతో మొక్కలను నాటలేదు. అంతకుముందు ఏడాది నాటిన మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటినందించేందుకు అప్పటి కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా అనుమతిచ్చారు. అయినా హరితహారం మొక్కలపై పురపాలిక అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో అవి ఎండిపోయాయి. 2020-21 సంవత్సరంలో వనపర్తి పురపాలికలో రెండు నర్సరీల్లో మొక్కలను పెంచి, ప్రధాన రహదారులు, ప్రభుత్వ పాఠశాలలు, ఉద్యానవనాల్లో వాటిని నాటేందుకు రూ.50 లక్షలు కేటాయించారు. ఆయా ప్రాంతాల్లో గుంతలు తీసి మొక్కలను నాటారు. గతంలో నాటిన మొక్కల రక్షణ కోసం ట్రీగార్డులు ఏర్పాటు చేయకపోవడంతో అవి పశువులకు ఆహారంగా మారుతున్నాయి. రహదారులకు ఇరువైపులా నాటిన చాలా మొక్కలు ఎండిపోయాయి. మరికొన్ని మోడుగా మారాయి. కొన్ని చోట్ల పిచ్చిమొక్కల మధ్య కనిపించకుండా తయారయ్యాయి. వనపర్తి పట్టణంలోని కర్నూలు రోడ్డులో మర్రికుంట పాలకేంద్రం నుంచి పెట్రోలు బంకు వరకు నాటిన మొక్కలకు కంచెలను ఏర్పాటు చేయలేదు. మేకలు మొక్కల ఆకులను తినడంతో అవి మోడుగా మారాయి. నీటిని సక్రమంగా పోయకపోవడంతో వాటిలో ఎదుగుదల కనిపించడం లేదు. పాలకేంద్రం వద్ద మొక్కలను తొలగించి, మరుగుదొడ్డిని ఏర్పాటు చేశారు.

# నిరుపయోగంగా గోదావరి నీటి పథకం

మందమర్రి :కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పనులు చేపడితే ఎప్పటికి పూర్తవుతుందో తెలియని అయోమయ పరిస్థితి. ఉన్న నీటి పథకాన్ని సద్వినియోగం చేసుకోకుండా.. నూతనంగా ఏర్పాటు చేసిన మరో నీటి పథకంపైనే ఆధారపడడంతో భవిష్యత్తులో మందమర్రి పట్టణ ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొనే అవకాశం ఉంది.మందమర్రి, బెల్లంపల్లి పుర ప్రజలకు తాగునీరు సరఫరా చేసేందుకు 2004 సంవత్సరంలో రూ.23 కోట్ల హడ్కో నిధులతో గోదావరి నీటి పథకం పనులు ప్రారంభించారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామ శివారులోని పంప్‌హౌజ్ నుంచి మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో సంపు వరకు ప్రధాన పైప్‌లైన్ నిర్మించారు. ముల్కల్ల పంప్‌హౌజ్‌లో 50 హెచ్‌పీ రెండు విద్యుత్తు మోటార్ల ద్వారా మందమర్రిలోని రెండు సంపులోనికి సరఫరా చేస్తారు. అక్కడి నుంచి స్థానిక యాపల్, సినిమాహాల్ ఏరియాలోని ఓవర్‌హెడ్ ట్యాంకులోకి పంపిస్తారు. అక్కడి నుంచి నివాసాల్లోని నల్లా కనెక్షన్ల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేశారు. ముల్కల్ల గోదావరి ఒడ్డున నిర్మించిన పంప్‌హౌజ్‌లోకి రెండేళ్ల క్రితం వరద నీరు చేరడంతో విద్యుత్తు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు చెడిపోయాయి. వీటికి మరమ్మతులు చేపట్టాలంటే సుమారు రూ.30-40 లక్షలు కావాలి. పురపాలికలో నిధులు లేక మరమ్మతులు చేయలేదు. దీనికి తోడు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనుల్లో గోదావరి నీటి పైపులు తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. కానీ బొక్కలగుట్ట వాగు వద్ద, మందమర్రి పట్టణంలోని దేవాపూర్ రైల్వేట్రాక్ వద్ద ఇంటర్ లింక్ పనులు చేపట్టడంలో జాప్యమవుతోంది. దీంతో ఈ పథకం రెండేళ్లుగా నిరుపయోగంగా మారింది. మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మంచిర్యాల మీదుగా మందమర్రి వరకు పైప్‌లైన్ ఇటీవల నిర్మించారు. ఈ పథకం ద్వారా ప్రస్తుతం పట్టణంలోని వార్డులకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. నాణ్యత లోపమా లేక ఇతర కారణమో కాని తరచూ పైప్‌లైన్లలో లీకేజీలు తలెత్తుతున్నాయి. దీంతో 3-20 రోజుల వరకు నీటి సరఫరా నిలిచిపోయిన సంఘటనలు ఉన్నాయి. ప్రజలు తాగునీటి కోసం



కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకుంటూ ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రస్తుతం గోదావరి పంప్‌హౌజ్ వద్ద మోటార్లు, ఇతర యంత్రాలు మరమ్మతులు చేపట్టాలంటే సుమారు రూ.40 లక్షలు అవుతుందని పుర ఇంజినీర్ అచ్యుత్తు తెలిపారు. ఏజెన్సీ వివాదం కారణంగా ఎన్నికలు లేక మందమర్రి పురపాలికలో నిధుల కొరత ఉంది. అందుకే అమృత్2.0కు ఈ పథకాన్ని అనుసంధానం చేశాం. ప్రస్తుతం డిమాండ్ మేరకు మిషన్ భగీరథ ద్వారా పట్టణ ప్రజలకు రెండు రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తున్నాం. నిధులు లేకపోవడంతో ముల్కల్ల వద్ద ఉన్న గోదావరి నీటి పథకాన్ని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అమృత్ 2.0కు అనుసంధానం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ పథకంలో బెల్లంపల్లికి తాగునీటి సరఫరా చేసే బాధ్యతను ఉపసంహరించుకొని క్యాతనపల్లి పురపాలికలకు సరఫరా చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. అమృత్ 2.0 పథకం నిధులు విడుదల అయిన వెంటనే పంప్‌హౌజ్ పునః నిర్మించి, మోటార్లు మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరా చేయనున్నారు. ఈ పనులు పూర్తి కావాలంటే చాలా సమయం పట్టే అవకాశం ఉంది.

# ఉపాధికి హామీ దక్కేనా?

గద్వాల:గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలను నివారించి సొంత గ్రామాల్లో పని కల్పించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉపాధిహామీ పథకం క్షేత్రస్థాయిలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం లేదు. ఒక్కో పంచాయతీలో రోజువారీగా కూలీల లక్ష్యం వంద మంది ఉండగా వస్తున్న వారి సంఖ్య 20లోపే ఉంటుంది. వ్యవసాయ, వ్యవసాయేతర పనులకు కూలీకి వెళ్లడం, సొంత వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావటంతో ఉపాధి పనులకు కూలీలు రావడం లేదని క్షేత్ర సహాయకులంటున్నారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.160 మాత్రమే వేతనం పడుతోంది. బయట వ్యవసాయ పనులకు రూ.400 నుంచి రూ.500 వరకు వస్తుండటంతో పనులకు కూలీలు ఆసక్తి కనబరచడం లేదు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఏటా ఉపాధిహామీ కూలీల సంఖ్య తగ్గుతూ వస్తోంది. ఉపాధిహామీ సిబ్బంది కూలీలకు పని ఎంత చేయాలని, ఎన్ని గంటలు, నిర్దేశిత కొలతలపై సరైన రీతిలో అవగాహన కల్పించటం లేదు. దీనికితోడు చేసిన పనికి డబ్బుల చెల్లింపులో జాప్యం కూలీలు తీరని సమస్యగా మారింది. ఈ ఏడాది వేసవిలో ప్రతీ గ్రామ పంచాయతీలో 20 కమ్యూనిటీ పనులను గుర్తించి వాటిని మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. అయితే ఇప్పటి వరకు సుమారు 35 శాతం గ్రామాల్లో పనులే మొదలు కాలేదు. పనులు మొదలైన చోట కూలీలు తక్కువగా రావడంతో ముందుకు సాగడం లేదు. మార్చి నెలాఖరు



నుంచి వరి కోతలు మొదలైతే కూలీలు ఉపాధి పనులవైపు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి ఉంటుంది. ఎక్కువగా చెక్‌డ్యాంల్లో పూడికతీత, జల సరంక్షణ, వ్యవసాయ భూములకు రహదారుల మరమ్మతుల పనులకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేశారు. పనులు పూర్తయితే ఇబ్బందులు తొలగుతాయని రైతులు ఆశిస్తున్నారు. ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తాం. గ్రామాల్లో కూలీలకు సరైన అవగాహన కల్పించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించాం. ఎంపీడీవోల పర్యవేక్షణలో పనులు కొనసాగుతున్నాయి. వ్యవసాయ పనులు పూర్తయితే ప్రతీ పంచాయతీలో 100 మంది వచ్చేలా చేసి పనికి తగ్గ వేతనం అందేలా చూస్తాం.

# పెరుగుతున్న వినియోగం..కాలుతున్న నియంత్రికలు!



ఆదిలాబాద్ :వోల్టేజీ, ఎక్కువ, తక్కువ సరఫరాలతోపాటు సామర్థ్యానికి మించి మోటార్లు ఉండటంతో నియంత్రికలు కాలిపోతున్నాయి. అన్నదాతలు ఆందోళనకు దిగుతున్నారు. వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలు విద్యుత్తు సరఫరా ఉంటుందని ప్రభుత్వం ప్రకటించడంతో యాసంగిలో సాగు విస్తీర్ణం భారీగా పెరగడంతో.. అవసరాలు పెరిగిపోయాయి.జిల్లావ్యాప్తంగా 30వేల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. యాసంగి సాగు ఎక్కువగా బోర్లు, బావులపైనే ఉండటంతో వినియోగం పెరిగి నియంత్రికలపై అదనపు భారం పడటంతో అవి తరచూ కాలిపోతున్నాయి. పాడైన వాటిని తీసుకురావడం, కొత్తవి తీసుకెళ్లడం రైతులకు భారంగా మారింది. మరమ్మతులకు గురైన వాటిని పొలాల నుంచి తరలించి, తిరిగి కొత్తవి బోరుబావుల వద్ద ఏర్పాటు చేయాలని విద్యుత్తు నియంత్రణ మండలి ఆదేశాలు జారీ చేసింది. దీనికోసం ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేశారు. కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో.. రైతులే డబ్బులు జమ చేసుకొని రవాణా, ఇతర ఖర్చులను భరించి మరమ్మతులు చేసుకుంటున్నారు. ఈమేరకు రూ.8-10వేలు ఖర్చు అవుతుందని వాపోతున్నారు. గతంతో పోలిస్తే యాసంగి సాగు మొదలైన తర్వాత మోటార్ల వినియోగం పెరిగింది. అక్టోబరులో 32 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం ఉండగా, నవంబరులో 41 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. నవంబరు, డిసెంబరు నెలల్లో వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఇదే నెలలో నియంత్రికలు మరమ్మతులకు రావడం ఎక్కువ అయింది. వీటిని బాగు చేసేందుకు ఆదిలాబాద్ పట్టణంలో ఒకే ఒక కేంద్రం ఉంది. ఇచ్చోడతో పాటు ఇటు ఉట్నూర్ తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికే రావాల్సి ఉంటుంది. ఎక్కువ మొత్తంలో రావడం, కేంద్రం ఒకటే ఉండటంతో.. సకాలంలో సరఫరా చేయలేకపోతున్నారు. జిల్లా మొత్తంలో 9,411 నియంత్రికలు ఉన్నాయి. 2022 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 827 కాలిపోయాయి. డివిజన్ల వారీగా.. ఆదిలాబాద్‌లో 640, ఉట్నూరు పరిధిలో 187 మరమ్మతులకు గురయ్యాయి. ఇచ్చోడలో అత్యధికంగా 262, తర్వాత జైనథ్‌లో 159, ఆదిలాబాద్ గ్రామీణ ప్రాంతంలో 129 కాలిపోయినట్లుగా అధికారులు చెప్పారు. నియంత్రికను రైతులకు అందించిన తరువాత ఆరు నెలల వరకు తిరిగి మరమ్మతుకు రాకూడదు. కాని కొన్ని తీసుకెళ్లిన తర్వాత కొద్ది నెలలకే కాలిపోవడంతో.. వారిపై భారం పడుతోంది. ప్రైవేట్ వాహనాల్లో నియంత్రికలను తీసుకువస్తే.. విద్యుత్తు శాఖ రైతులకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.


# గురుకులాల్లో ప్రమాద ఘంటికలు



ఇటిక్యాల : జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి చౌరస్తా సమీపంలోని కేజీబీవీ ఎదుట ఉన్న గుంత ప్రమాదకరంగా మారింది. ఈ విద్యాలయం ప్రాంగణంతోపాటు చుట్టుపక్కల విష సర్పాలు సంచరిస్తున్నాయి. గతంలో వసతి గృహంలోకి ఎలుకలు దూరి విద్యార్థినులను కొరికి గాయపరచగా పలువురు అనారోగ్యం పాలయ్యారు. విద్యాలయంలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని కోరినా ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. వనపర్తి శివారులోని నాగవరం వద్ద బీసీ గురుకులం, కడుకంట్ల గురుకుల పాఠశాల విద్యార్థులు వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. 480 మంది విద్యార్థులకు సరిపోయే డార్మెటరీ సౌకర్యం లేకపోవడంతో కొందరు డార్మిటరీలో, మరికొందరు తరగతి గదుల్లో నిద్రపోతున్నారు. విద్యార్థులంతా ఒకేసారి భోజనం చేసేందుకు చోటు లేకపోవడంతో కొందరు డార్మెటరీలో భోజనం చేస్తూ కనిపించారు. సరైన వసతి లేకపోవడంతో అనారోగ్యం పాలవుతున్నామని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లిలోని బీసీ గురుకులంలో మౌలిక వసతులు కొరవడ్డాయి. కోళ్ల షెడ్డును అద్దెకు తీసుకుని పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ మొత్తం 460 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. స్నానాల వసతికి విద్యార్థుల నుంచి రూ.50 చొప్పున వసూళ్లు చేసి నీటి పైపులు(గొట్టాలు) ఏర్పాటు చేశారు. కనీసం వీటికి నీటి సరఫరా కూడా లేదు. మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. పాఠశాల నుంచి వచ్చే మురుగునీరు మడుగులోకి వచ్చి చేరడంతో దుర్వాసన వెదజల్లుతూ విద్యార్థినులు అనారోగ్యం పాలవుతున్నారు. మహబూబ్‌నగర్ శివారులోని ఓ గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలిక కింద పడటంతో తలకు బలమైన గాయమైంది. వెంటనే చికిత్స అందించాల్సిన స్టాఫ్ నర్సు సమయంలో లేరు. ఉపాధ్యాయులు నర్సుకు ఫోన్ చేస్తే ఓ టాబ్లెట్ పేరు చెప్పి వేసి పడుకోపెట్టండి అని ఉచిత సలహా ఇచ్చారు. ఆ బాలికకు తగిలిన దెబ్బ తీవ్రత అధికంగా ఉండడంతో ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులకు వెంటనే సమాచారం ఇవ్వడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఇదొక్కటే కాదు.. ఉమ్మడి జిల్లాలో చాలాచోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది.అనారోగ్యం పాలైనా, ప్రమాదాలబారిన పడినా వెంటనే వైద్య సేవలు అందడంలేదు. ఉమ్మడి జిల్లాలో 104 గురుకులాలు ఉండగా సుమారు 65వేల మంది చదువుతున్నారు. ఉమ్మడి జిల్లాలో పలు గురుకులాలు ప్రైవేటు భవనాల్లో నడుస్తున్నాయి. ఆయా భవనాల్లో సరైన సౌకర్యాలు ఉండటం లేదు. రెండు, మూడు అంతస్తులు ఉండడంతో ఒక్కోసారి ప్రమాదవశాత్తు కింద పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. గదులకు వెంటిలేటర్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో దోమల స్వైర విహారం చేస్తుండటంతో అనారోగ్యం బారిన పడుతున్నారు

# నిరుపయోగంగా దుకాణ సముదాయం

కరీంనగర్ :కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో చిన్న తరహా పట్టణాభివృద్ధి సంస్థ(ఐడీఎస్‌ఎంటీ) నిధులు రూ.3.86 కోట్లతో మున్సిపల్ పాత అతిథిగృహంలో దుకాణ సముదాయం నిర్మించింది. 2005లో శంకుస్థాపన చేయగా టెండర్లు నిర్వహించి పనులు పూర్తయ్యే సరికి పదేళ్లు పట్టింది. జీ౦1లో 35 దుకాణాలు నిర్మించారు. సెల్లార్ పార్కింగ్ కోసం వదిలేశారు. చుట్టూ ప్రహరీ నిర్మించారు. ఇప్పుడు అది నిరుపయోగంగా ఉంది. ఐడీఎస్‌ఎంటీ దుకాణాల సముదాయంలో ఉన్న షట్టర్లు లోపలి భాగంలోనే ఉన్నాయి. మార్కెట్ ప్రాంతంలో అందులో ఏ దుకాణం ఉందనే విషయం కనిపించదు. పైగా మొదటి అంతస్తులో ఇవి ఉండగా సెల్లార్ లోపలి భాగం నుంచి మెట్లు కట్టారు. వినియోగదారులు లోపలికి వచ్చి పై అంతస్తులోకి వెళ్లి ఏ దుకాణంలో ఏముందనే విషయం తెలుసుకోవాల్సి ఉంటుంది. అలా నిర్మించడంతోనే వాటికి డిమాండ్ తగ్గిందనే వాదనలు వినిపిస్తున్నాయి. అప్పటి ఐఏఎస్ కమిషనర్లు ఆదాయం పెంచుకోవడానికి ఖాళీగా ఉన్న దుకాణాలన్నింటికీ వేలంపాట నిర్వహించారు. ఔత్సాహికులు ఉత్సాహం చూపించగా, ఒకరిద్దరు వచ్చి వెనక్కి తగ్గారు. రెండు సార్లు ప్రకటన జారీ చేసి



అభిప్రాయాలు సేకరించారు. మార్కెట్, ప్రధాన రోడ్డు వైపు దుకాణాలు ఉండేలా నిర్మించి ఇవ్వాలని అప్పట్లో పలువురు సూచించారు. నిత్యం రద్దీగా ఉండే వ్యాపార, వాణిజ్య ప్రాంతంలో ఉన్న ఈ దుకాణ సముదాయం వినియోగంలో లేకపోవడంతో ఏటా దీని ద్వారా వచ్చే ఆదాయం రాకుండాపోతుంది.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com